అనుదినం... జనస్వరం

మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

1st MAY

మేడే ప్రత్యేక అనుబంధం

ప్రతి రక్తపు బొట్టును ఇంధనంగా చేసి.. ప్రతి చెమట చుక్కను ఆయువుగా పోసి.. అణువణువును ధారబోసి.. క్షణక్షణం శ్రమిస్తూ.. పరిశ్రమిస్తూ..అహర్నిశలు దేశ అభివృద్ధికి.. అభ్యున్నతికి పాటుపడుతున్న కార్మిక, కర్షక, శ్రామికులకు.. మేడే శుభాకాంక్షలు

ప్రత్యేక సంచిక

12 పేజీలు | సోమవారం 01 మే 2023 | www.navatelangana.com



మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలు

- పోరాడి సాధించుకున్న హక్కుల్ని హరిస్తున్న మోడీ
- కార్మిక చట్టాల్ని రద్దు చేసి లేబర్ కోడులెందుకు
- త్యాగాలు, పోరాట తెగువకు గుర్తుగా మేడే ఉత్సవాలు
- నవతెలంగాణతో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక వర్గం ఐక్యతకు, చైతన్యానికి ప్రతి రూపమైన మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్ అన్నారు. మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. 8 గంటల పని విధానం కోసం అమెరికా చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు పోరాడి రక్తం చిందించిన ఫలితంగానే ప్రపంచ కార్మికులకు హక్కులు సాధించబడ్డాయని పేర్కొన్నారు. లక్షలాది మంది కార్మికులు సంఘటమై పని గంటల తగ్గింపు కోసం పోరాడితే అప్పటి అమెరికా పాలకులు నిరంకుశంగా వ్యవహరించి కాల్పులకు పాల్పడితే ఆ రక్తపు ధారలలో తడిసిన ఎర్రని జెండా పోరాట పతాకమై ఎగురుతుందన్నారు. 137 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన విరోచిత పోరాటాల ఫలితంగా సాధించుకోబడిన కార్మిక చట్టాలు, హక్కుల్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ప్రధాని మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. కార్మికుల చేత వెట్టి చేయించుకునేలా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోహదపడేలా చట్టాల్ని సవరిస్తుందన్నారు. కార్మికులపై పని భారం పెంచడం, వారికిచ్చే వేతనాలు తగ్గించడం కోసం ఉపయోగపడేలా లేబర్ కోడ్‌ల్ని రూపొందించారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే చట్టబద్ధ ఆదేశాలను, న్యాయ స్థానాల తీర్పులను కేంద్రం బుట్టదాఖలు చేస్తుందన్నారు. కార్మికుల పని భారాన్ని పరిశీలిస్తే మన దేశంలో కార్మికుడు రోజుకు 521 నిమిషాలు, వారానికి 60 గంటలా 47 నిమిషాల పాటు ఉత్పత్తి ప్రక్రియలో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇతర దేశాలను గమనిస్తే చైనాలో వారానికి 46 గంటలు, యునైటెడ్ కింగ్‌డమ్‌లో వారానికి 36 గంటలు, యునైటెడ్ స్టేట్స్, జర్మనీలో 37 గంటలు మాత్రమే పని చేస్తున్న పరిస్థితులున్నాయని వివరించారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడిదారుని వాటా15.7 శాతం నుంచి 53.8 శాతానికి పెరిగిందన్నారు. అదే వేతనాల్లో మాత్రం కార్మికుని వాటా 51.5 శాతం నుంచి 14.8 శాతానికి పడిపోయిందన్నారు. మేడే అనే ప్రపంచ కార్మిక దినోత్సవం అమరుల త్యాగాలతో సాధించుకున్న హక్కులను, చట్టాలను కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం బలి ఇస్తున్నారన్నారు. మేడే స్ఫూర్తికి బీజేపీ ప్రనభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. నయా ఉదారవాద విధానాలు, సంస్కరణల అమలు వల్ల ఆర్థిక అసమానలతు తీవ్రమవుతున్నాయన్నారు. దేశంలో కరోనా లాంటి సంక్షోభ కాలంలో శతకోటీశ్వరుల సంఖ్య భారీగా పెరిపోయిందన్నారు. అదే పేద, దిగువ మధ్య తరగతి ప్రజల ఆదాయాలు మాత్రం పెద్ద ఎత్తున తగ్గిపోయానని గుర్తు చేశారు. ధరల్ని నియంత్రిస్తామని, నల్ల ధనాన్ని తెచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షల వేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాల్ని ఎండగడుతూ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు సాగించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని చట్టాలు చెబుతున్నా...కోర్టులు తీర్పు చెప్పినా కేంద్ర ప్రభుత్వానికి పట్టడంలేదన్నారు. పెరిగే ధరలు..పెరగని జీతాలతో కార్మిక వర్గం బతకడమే కష్టంగా మారిందన్నారు. మేడే ఉత్సవాలను పండగ మాదిరిగా కాకుండా కార్మికుల త్యాగాలు, పోరాట తెగువకు గుర్తుగా మేడే ఉత్సవాలను నిర్వహించాలని సీఐటీయూ పిలుపు నిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 1 నుంచి వారం రోజుల పాటు మేడే వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఊరూ వాడలు, పారిశ్రామిక కేంద్రాల్లో ఎర్రజెండాలు ఎగరవేస్తామని, ప్రధాన సెంటర్‌లో ఆటా-పాటా-మాటా కార్యక్రమాల ద్వారా కార్మికుల్ని చైతన్య పరిచే విధంగా మేడే కార్యక్రమాన్ని జరుపుకోవాలని కోరారు. ప్రతి మండల, పట్టణ కేంద్రాలు, పారిశ్రామిక వాడల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సీఐటీయూ ఏర్పాట్లు చేసిందన్నారు. యావత్ కార్మిక వర్గం మేడే పోరాట స్ఫూర్తిని పొందేందుకు మేడే ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

అరకొర వేతనాలతో అవస్థలు





- కుటుంబం గడవలేని స్థితిలో పారిశుద్ధ కార్మికులు
- మూడు నెలలకు ఒకసారి వేతనాల చెల్లింపు
- కాంట్రాక్టు పనులు చేయించుకుంటున్న సర్పంచ్ లు

నవతెలంగాణ - రామాయంపేట

గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు వెట్టిచాకిరీకి గురవుతున్నారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విధులు నిర్వహిస్తున్న అరకొర వేతనాలతో అవస్థలు తప్పడం లేదు. తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి మురికి పనులు చేస్తున్న, ఆ మురికి వారి జీవితాలను, ఆర్థిక పరిస్థితులను కూడా వదలడంలేదు. రామాయంపేట మండలంలో 10 గ్రామపంచాయతీలలో సుమారు 100 మది పంచాయతీ కార్మికులు విధుల్లో నిర్వహిస్తున్నారు. వీరికి రూ. 8500 వేతనం చెల్లించాల్సి ఉండగా కొన్ని గ్రామపంచాయతీలో కేవలం రూ. 5000, రూ. 6000 చెల్లిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటిన ఈ పరిస్థితుల్లో పారిశుద్ధ కార్మికులకు చెల్లించే రూ. 8500 ఏ మూలకు సరిపోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొద్దిపాటి వేతనం కూడా మూడు, నాలుగు నెలలకు ఓసారి వస్తుండడంతో నెలల తరబడి జీతాల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోతున్నారు.

ఉదయం 5 గంటలకే విధుల్లోకి..

గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే పారిశుద్య కార్మికులు ప్రతిరోజు ఉదయం 5 గంటలకే పనుల్లో చేరుతున్నారు. ఉదయం 5 నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామంలోని చెత్తాచెదారం తొలగిస్తూ, డ్రైనేజీలను శుభ్రం చేస్తూ, మురికి, దుర్గంధం మధ్య కాలం వెల్లడిస్తున్నారు. ఇంత చేస్తున్న, పనికి తగిన ఫలితం ఉండడం లేదు. బతుకుదెరువు కోసం మురికి పనులు చేయాల్సి వస్తుందని, ఈ పనిని వదిలి వెళ్ళలేని కుటుంబ పరిస్థితులలో ఉన్నామని పలువురు పరిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి వెళ్తే ప్రతిరోజు రూ. 400 నుండి రూ.500 రూపాయల కూలీ చెల్లిస్తున్నారని, తమ కన్నా రోజువారి కూలీలు నయం అని పంచాయతీ కార్మికులు తెలిపారు. దినసరి కూలీలు ఉదయం 10 గంటలకు పనుల్లో చేరి సాయంత్రం 5 గంటలకు ఇంటికి వస్తారని, తాము మాత్రం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు పనులు చేస్తున్నామని, అయినా మాకు వచ్చేది రోజు కేవలం రూ. 283 అని అంటున్నారు.

గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న కారోబార్లు

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు వసూలు చేస్తూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నారు. ఈ పనులతో పాటు పంచాయతీ కార్యదర్శులు చేసే పనులు కూడా వీరు చేస్తున్నప్పటికీ వీరికి అరకొర వేతనాలే అందుతున్నాయి. వీటికి తోడు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ల పనులు కూడా చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు కారోబార్లు ఆవేదన చెందుతున్నారు. అయినా తమకు వచ్చే అరకొర వేతనాలతో పిల్లల్ని చదివించలేక, ఇంటి బరువులు మోయలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.


కాంట్రాక్టు పనులకు పంచాయతీ సిబ్బంది

గ్రామాభివృద్ధి కోసం వచ్చే నిధుల ద్వారా గ్రామంలో చేసే సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి కాంట్రాక్టు పనులకు పలు గ్రామాల సర్పంచ్ లు పంచాయతీ కార్మికులతో చేయిస్తున్నారని ఆరోపణలున్నాయి.ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మురికి పనులు చేసే పంచాయతీ కార్మికులతో, సర్పంచ్ లు కాంట్రాక్టు పనులు చేయించడంతో ఇబ్బందులకు గురవుతున్నామని పారిశుద్ధ్య కార్మికులు అంటున్నారు. నిత్యం చెత్తాచెదారం శుభ్రం చేస్తూ మురికి కాలువలు తీస్తూ, మళ్లీ కాంట్రాక్టు పనులు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు.

భయం భయంగా విధులు..

ప్రతిరోజు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పని చేసే విద్యుత్ హెల్పర్లు విద్యుత్ పోల్స్ ఎక్కి బల్బులు మారుస్తూ, భద్రతలేని కొలువులో జీవితాలను గడుపుతున్నారు. వీధి లైట్లు వెలిగించడానికి అర్ధరాత్రి కూడా పనిచేయాల్సి ఉంటుంది. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేస్తున్న తమకు కొలువులు పర్మినెంట్ అయ్యే అవకాశం కనిపించడం లేదని అంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు కనీస వేతనాలు చెల్లిస్తూ, కొలువులు పర్మినెంట్ చేయాలని పారిశుద్ధ్యం కార్మికులు కోరుతున్నారు.


సమస్యలు పట్టించుకోని సర్కార్



ఆరోగ్యాలను పణంగా పెట్టి గ్రామాలను ఆరోగ్యంగా ఉంచడం కోసం పని చేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. పంచాయతీ కార్మికులకు సరిపడా వేతనాలు చెల్లించాలి. పారిశుద్ధ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి మూడు సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. 2019 సంవత్సరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతూ, కారోబార్లకు అసిస్టెంట్ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

- బాలమణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు


వేతనం సరిపోవడం లేదు



15 ఏళ్లనుంచి ధర్మారం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న, ప్రభుత్వం ఇచ్చే వేతనం సరిపోవడం లేదు. నిత్యవసర సరుకులు ధరలు బాగా పెరిగాయి. కుటుంబ ఖర్చులకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది.

- ఎల్లం, డి.ధర్మారం కార్మికుడు

బడ్జెట్ సమస్యతో ఆలస్యం




పారిశుధ్య కార్మికుల వేతనాలు మూడు నాలుగు నెలల క్రితం వరకు బడ్జెట్ సమస్యతో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవం. ప్రస్తుతం వేతనాలు పూర్తిస్థాయిలో అందజేశాము. కార్మికులతో కాంట్రాక్టు పనులు చేయిస్తే సర్పంచ్‌లపై చర్యలు తీసుకుంటాం.

- ఎంపీడీవో ఉమాదేవి


మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులారా ఏకం కండి
పోరాడితే పోయేదేమి లేదు బానిస
సంకెళ్ళు తప్ప, అమర వీరుల స్ఫూర్తితో
కార్మిక హక్కుల పరిరక్షణ దినంగా
కార్మికులకు, అధికారులకు,మిత్రులకు,
శ్రేయోభిలాషులకు కార్మిక సోదరులకు
మేడే శుభాకాంక్షలు
జె. మల్లికార్జున్
యూనియన్ అధ్యక్షులు
తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు (CITU)
తోషిబా ట్రాన్స్‌మిషన్ & డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ వర్కర్స్ యూనియన్
రుద్రారం రి.నెం. A-2634, CITU అనుబంధం సంగారెడ్డి జిల్లా


మేడే శుభాకాంక్షలు
కార్మిక సోదర సోదరీమణులకు, కార్మిక లోకానికి, ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY
Project by
TVR INFRA LLP
PHR
enclave
DTCP
DTCP.LP NO 0016/LO/3052/2022
RERA APPROVED
RERA No.
P01300005819
Managing Director
T. Venkat Reddy,
TVR INFRA LLP
PHR Enclave offers luxurious villa plots in the heart of Gajwel town.
Contact 84999 81666 | 93910 31739
Gajwel a jewel in the crown of Telangana.


మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమి లేదు
బానిస సంకెళ్ళు తప్ప, అమర వీరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల
పరిరక్షణ దినంగా కార్మికులకు, అధికారులకు,మిత్రులకు,
శ్రేయోభిలాషులకు కార్మిక సోదరులకు
మేడే శుభాకాంక్షలు
సాయిత్రిషుల్ బార్ & రెస్టారెంట్
సాయిదీక్షిత్ బార్ & రెస్టారెంట్
ఇస్నాపూర్, పటాన్‌చెరు మం॥ సంగారెడ్డి జిల్లా
శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు
ఎమ్మెల్యే - పటాన్‌చెరు
జి. సునీల్ కుమార్ రెడ్డి



- మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు
- 12 గంటల పని విధానాం తెచ్చేందుకు కుట్రలు
- పారిశ్రామిక కేంద్రాల్లో మేడే వారోత్సవాలు
- నవతెలంగాణతో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం

లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి పెను ప్రమాదం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక వర్గానికి పెను ప్రమాదమేర్పడిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ.మల్లేశం అన్నారు. మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాడిన ఫలితంగా అనేక కార్మిక చట్టాలు, హక్కులు కల్పించబడ్డాయన్నారు. అలాంటి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చారని తెలిపారు. వీటి ద్వారా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగిస్తూ పని భారం పెంచుతున్నారని పేర్కొన్నారు. యూనియన్లు పెట్టుకునేందుకు వీల్లేకుండా కంపెనీల యజమానులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే చట్టబద్ద ఆదేశాలను కూడా కేంద్రం తుంగలో తొక్కిందన్నారు. కేంద్రం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చేయించుకునే పద్దతి కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో వలస కార్మికులు రోజు రోజుకు పెరుగుతున్నారన్నారు. వారికి ఉద్యోగ భద్రత లేకపోవడమే కాకుండా కనీస సదుపాయాలు కూడా కల్పించడంలేదన్నారు. నైపుణ్యం లేని వాళ్లను తక్కువ వేతనాలకు పెట్టుకుంటున్న యాజమాన్యాలు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగినా గాయాల పాలైనా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. పాశమైలారం, బొల్లారం, జహీరాబాద్, సంగారెడ్డి, కొండాపూర్, పటాన్‌చెరు, గుమ్మడిదల వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో వలస కార్మికులకు కనీస సదుపాయాల కల్పించే పరిస్థితి లేదన్నారు. వారంతా వాలస కార్మికులు కావడమే కాకుండా అసంఘటితంగా ఉండడం వల్ల వారితో వెట్టి చేయించుకుంటున్న పరిస్థితి కొనసాగుతుందన్నారు.

సీఐటీయూ నాయకత్వం బలంగా ఉన్న చోట మెరుగైన వేతన ఒప్పందాలు చేస్తుందన్నారు. కార్మిక వర్గం పక్షాన నిబద్ధతతో పనిచేస్తున్నందున సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అత్యధిక కంపెనీల్లో సీఐటీయూ జెండా విజయబాహుట ఎగరవేస్తుందన్నారు. మహేంద్ర మహేంద్ర, తోషిబా, కిర్బీ, సీబీఎల్, శాండ్విక్, టీఐడీయూసీతో పాటు ఇతర అనేక కంపెనీల్లో మెరుగైన వేతన ఒప్పందాలు అమలుతున్నాయన్నారు. కార్మికుల వేతన సమస్యలతో పాటు ఇతర సదుపాయాలు, హక్కులు, సమస్యల కోసం సీఐటీయూ సమరశీలంగా కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. మేడే అంటే పండగ కాదని, లక్షలాది మంది కార్మికుల త్యాగం, పోరాట స్ఫూర్తి అని అన్నారు. అమర వీరుల పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు సాగించాల్సి ఉంటుందన్నారు.

కార్మిక వర్గంతో కర్షకులు, శ్రామికులు, రైతులు, మహిళలు, సామాజిక తరగతులు సైతం ఐక్యంగా ఉద్యమించి మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని, ధరల్ని నియంత్రిస్తామని, నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, రైతుల ఆదాయం రెండింతలు చేస్తామని గొప్పలు చెప్పిన మోడీ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. పైగా ఆర్థిక సంక్షోభం వెంటాడుతున్న పరిస్థితుల్లో దేశంలోని శతకోటీశ్వర్ల సంఖ్య పెరగడమే కాకుండా ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానానికి ఎగబాకారంటే మోడీ వారి కోసం ఎంత ఊడిగం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. మరో పక్క మాత్రం పేదలు మరింత పేదలుగా మారుతున్నారన్నారు. అసమానతలతో కూడుకున్న సమాజం పోయి సమసమాజం సాధించుకునేందుకు సీఐటీయూ వర్గ పోరాటాలు చేస్తుందన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాల్ని ఎండగట్టేందుకు సామాజిక న్యాయం కోసం జమిలీ పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పారిశ్రామిక కేంద్రాల్లో మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించమంటే రాబోయే కాలంలో సమరశీల పోరాటాలకు పునరంకితం కావడమే అన్నారు.

కాలం మారినా.. మారని శ్రమ జీవుల బతుకులు



- రోజురోజుకు తగ్గిపోతున్న భద్రత
- అయోమయంలో కార్మిక లోకం
- నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం

నవతెలంగాణ - జహీరాబాద్

ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా.. కార్మికుల జీవితాల్లో మార్పులు కానరావడం లేదు. దశాబ్దాలుగా వెట్టి చాకిరీ చేస్తున్నా అభివృద్ధి కనిపించడం లేదు. చట్టాలు సక్రమంగా అమలు కాక కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. రోజంతా పని చేస్తున్నా వారికి దక్కేది అంతంతే. ఈ ప్రభుత్వాల హయాంలో కార్మికులు దిన దిన గండంగా బతకాల్సి వస్తుంది. ఏ రోజు వారికి అండగా ఉన్న చట్టం మారుతుందో తెలియని పరిస్థితి. సమసమాజంలో ఎర్పడుతున్న పరిణామాలను పాలకులు ఆయుధంగా వాడుకోని అదును చూసి కార్మిక చట్టాలను చట్టసభల్లో చర్చించకుండా రద్దు చేయడంతో కార్మికుల బతుకుల అయోమయంగా మారుతున్నాయి.

మేడే ఒక చరిత్రాత్మక చైతన్య దినం

తమ హక్కుల కోసం పోరాటం చేసి కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికి కొత్త వెలుగులు అందించిన చరిత్ర మేడేకు ఉంది. అందుకే నాడు కార్మికులు 8 గంటల పనిదినం కోసం పోరాడారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి కార్మిక ప్రపంచానికి చీకటిని చేరిపేసి వెలుగునందించారు. వారి పోరాటం నేటి సమాజానికి సైతం స్ఫూర్తి. 19వ శతాబ్దంలో పెట్టుబడిదారులు కార్మికులను చేస్తున్న దోపిడీని గ్రహించి మార్క్సిస్టు మూల పురుషుడు కార్ల్‌మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకేళ్లు తప్ప అని ఇచ్చిన నినాదానికి కార్మికుల నుంచి ఉవ్వేత్తున స్పందన వచ్చింది. ఇంగ్లాడ్ యురోపియన్ దేశాల్లో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో అటు కార్మిక రంగం అంతే వేగంగా విస్తరించింది. ఈ పారిశ్రామిక విప్లవం ప్రారంభ సమయంలో కార్మికులను యాజమాన్యాలు బానిసల్లా పని చేయించుకునే వారు. కార్మికులకు కనీస సౌకర్యాలు, తగిన వేతనం, కల్పించకపోగా రోజుకు 18 నుండి 20 గంటలు పని చేయించే వారు. దీంతో కార్మికులు మొదటి సారిగా 1806లో తిరుగుబాటు చేశారు. బ్రిటన్‌లో ప్రారంభమైన ఈ తిరుగుబాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు యూరప్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలకు పాకింది. 8 గంటలకు పనిదినం, 8 గంట నిద్ర, 8 విశ్రాంతి కావాలంటూ అటు యూరప్ లోను, ఇటూ అమెరికాలోని కార్మికులు ఉద్యమించారు. ఈ తిరుగుబాటు మొత్తానికి అమెరికా ఫేడరేషన్ ఆఫ్ లేబర్స్ యూనియన్ నాయకత్వం వహించింది. చికాగో నగంలో 1886 మే 1న హే మార్కెట్ ప్రాంతంలో కార్మికుల హక్కుల కోసం భారీ నిరసన ప్రదర్శన జరిపారు. ఈ ర్యాలీని చెదరగోట్టేందుకు అమెరికా ప్రభుత్వం పోలీసులను ఊసిగోల్పింది. దీంతో రెచ్చిపోయిన పోలీసులు ప్రదర్శనపై కాల్పులు జరిపారు. నలుగురు కార్మికులు తుపాకీ తుటాలకు బలయ్యారు. కాల్పులకు వ్యతిరేకంగా మే 4న మరో నిరసన సభ ఏర్పాటు చేశారు. ఈ సభను చెదరగోట్టే ప్రయాత్నంలో పోలీసులు మరోసారి ప్రతాపాన్ని చూపారు. స్వైర విహారం చేశారు. దీంతో చికాగోలోని హే మార్కెట్ రక్తంతో పూర్తిగా తడిసి ముద్దయింది. అక్కడే అవిర్భవించింది ఈ అరుణపతాకం. ఆ విధంగా మే 1 ప్రపంచ కార్మిక వర్గ విప్లవ పోరాట ఉద్యమ చరిత్రలు రక్షాక్షరాలతో లిఖించబడింది.

నేటికీ అందని హక్కులు

జహీరాబాద్ నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ కార్మికులకు మాత్రం కనీస హక్కులు కూడా అందడం లేదు. జహీరాబాద్ ప్రాంతంలోని పరిశ్రమలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస సౌకర్యాలు, పనికి తగిన వేతనం అందడం లేదు. జహీరాబాద్ పరిసరాలలోని మహీంద్ర ఆండ్ మహీంద్ర, మహీంద్ర ట్రాక్టర్ ప్లాంట్, మూస్కో, అల్లానా, అల్ఫా, ముంగి, ఎంజీ తదితర పరిశ్రమలలో కార్మికులకు నేటికి పనికి తగిన వేతనం అందడం లేదు.గతంలో మహీంద్ర ఆండ్ మహీంద్ర కాంట్రాక్టు కార్మికులు పనికి తగిన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని 15 రోజుల పాటు నిరవధిక సమ్మె చేపట్టారు. దీంతో స్పందించిన యాజమాన్యం కార్మికుల డిమాండ్లను అంగీకరిస్తున్నట్లు ఒప్పుకుంది. కాని నేటికి వాటిని అమలు మాత్రం చేయలేదు.పరిశ్రమ యాజమాన్యం హామీ మాటలకే పరిమితం అయిందని కార్మికులు వాపోతున్నారు.



దినదినగండంగా గడుపుతున్న దినసరి కూలీలు


జహీరాబాద్ పట్టణంలో దినసరి కూలీలుగా పనులు చేస్తున్న హమాలీ కూలీలు దినదిన గండంగా జీవనన్ని గడుపుతున్నారు. ఎప్పుడు పనులు ఉంటాయో.. ఎప్పుడు పనులు ఉంటాయో తెలియని పరిస్థితి. దీంతో పనులు లేనప్పుడు పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది. నేటికి వారికి ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి ఎలాంటి సౌకర్యాలు అందడం లేదు.

తగ్గుతున్న వ్యవసాయ సాగు

జహీరాబాద్ నియోజక వర్గంలోని పంట పోలాలకు పెద్ద మొత్తంలో అధికారలు ఎన్‌ఏలు చేయడంతో రోజురోజుకు పంటపొలాలు తగ్గిపోయి ప్లాట్లుగా మారుతున్నాయి. దీంతో గిరిజన తండాల్లో, గూడెంలలో ఉండే నిరు పేదలకు ఉపాది లబించక పోవడంతో జహీరాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో వందల సంఖ్య దినసరి కులీలు వచ్చి చేరుతున్నారు. పశువుల సంతలో పశు వులకు బేరామాడిన విదంగా బేరమాడి కులీకి తిసుకెల్లుతారని పలుఉరు దినసరి కులీలు తెలిపారు. ఉదయం 8 గంటలనుండ్డి గుమ్మికుడన కులీలు 10 గంటల వరకు కులీ కోసం వేతుకులాడుతారు. కుదిరితే కులీ లెదా పస్తులె మరి.


మేడే శుభాకాంక్షలు
CITU
ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కార్మిక లోకానికి,
పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మేడే శుభాకాంక్షలు...
1st MAY HAPPY LABOUR DAY
చుక్క రాములు
సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు
AB INBEV INDIA EMPLOYEES UNION (CBL)
ABINVEV INDIA CONTRACT WORKERS UNION
AFFILIATED TO CITU REGD NO. A-3415
Vil: SHIVAMPET, Mdl: CHOUTKUR, SANGAREDDY Dist.


CITU
ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకేళ్ళుతప్పా...
ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మి సోదర సోదరీమణులకు మేడే శుభాకాంక్షలు
CITU State President
CHUKKA RAMULU
Dist Prisedent
B. MALLESHAM
G. SAILU
UB EMPLOYEES UNION
Regd No. B-1910, Affiliated To CITU
RECOGNISED BY THE MANAGEMENT
Vill: Mallepally, Mdl: Kondapur, Sangareddy District
1st MAY HAPPY LABOUR DAY


మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులారా ఏకం కండి
పోరాడితె పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప,
అమర వీరుల స్పూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ
దినంగా కార్మికులకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు కార్మిక సోదరులకు
మేడే శుభాకాంక్షలు
కరీం ఖాన్
కంది మండల కో-ఆప్షన్ మెంబర్
గ్రా॥ & మం॥ కంది, సంగారెడ్డి జిల్లా
ఖాజా ఖాన్
బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు



అరుణ పతాకాలను ఆవిష్కరించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవ తెలంగాణ సిద్దిపేటఅర్బన్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 137వ "మేడే" వారోత్సవాలను సిద్దిపేట జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డులలో జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శ్రామిక వర్గానికి కొండంత అండగా ఉండే ఎర్ర జెండాలను వీధి వీధిన ఆవిష్కరించాలని ఆయన కోరారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి, లేబర్ కోడ్‌ల పేరుతో కార్పొరేట్లకు అధికారాలను కట్టబెడుతున్నారని, పేదలపైన భారాలు మోపి, కార్పొరేట్ దోపిడీదారులకు రాయితీలు యిస్తున్న విధానాలను ఎండగట్టాలన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులం, మతం పేరుతో కార్మిక వర్గాన్ని, ప్రజలను విడదీసే కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలన్నారు. కార్మికులు, రైతు కూలీల ఐక్యతతోనే బిజెపి దోపిడీ పాలనను అంతం చేయాలన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికుల రక్తంతోనే ఎర్రజెండా ఆవిర్భవించిందన్నారు. మేడే పేరుతో శ్రమ జీవుల జెండా అయిన ఎర్ర జెండాను కాకుండా, రకరకాల జెండాలు ఆవిష్కరించి కార్మికవర్గాన్ని అవమానించటాన్ని కార్మికులు నిరసించాలన్నారు. అన్ని రకాల దోపిడీల నుండి ప్రజలను, కార్మిక వర్గాన్ని విముక్తి చేయగలిగేది మేడే కార్మిక వీరులు తమ రక్తంతో ఆవిష్కరించిన ఎర్రజెండా మాత్రమేనని, ఆ స్ఫూర్తితో మేడేను జరపాలని మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.జిల్లా పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్,కాముని గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్,నాయకులు రెడ్డమైన అరవింద్,కర్రోల్ల నవీన్,చెప్యాల సంతోష్, మద్దూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



















పొగబారుతున్న బీడీ కార్మికుల బతుకులు

- 15 రోజులు కూడా లేని పని దినాలు
- గంపచాట్ పేరుతో నెలకు 18వందల బీడీలు దోపిడి
- కంపెనీ నష్టాల పేరుతో వెయ్యి బీడీలకు ఆరు రూపాయలు
- బట్వాడాగా కుర్ కురే ప్యాకెట్లు
- పాలకులు మారిన మారని బీడీ బతుకులు
- అమలుకు నోచుకోని జీవో 41



నవతెలంగాణ-రామాయంపేట

బీడీ పరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్న బీడీ కార్మికుల బతుకులు పొగబారుతున్నాయి. అక్షరాలు రాని బీడీ కార్మికులు ప్రతిరోజూ అనేక మోసాలకు గురవుతున్నారు. ఎన్నికల్లో పాలకులు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం కావడంతో వారి బతుకులు దీనిస్థితికి చేరుకున్నాయి. ప్రతీరోజు బీడీలు చుడితే గాని కుటుంబ పోషణ గడవదు. కార్మికులను తూకంలో మోసం, నాసిరకం తుని కాకుతో నాణ్యమైన బీడీలు తేవాలని యాజ మాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్నాయి. బీడీ కార్మికుల కూలీ రేట్ల చెల్లింపుల్లో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కడంతో బీడీ కార్మికులు ఇబ్బందులకు గురి అవుతు న్నారు. జిల్లాలో వ్యవసాయం తరువాత బీడీ పరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్న వారు అధికంగా ఉన్నారు. జిల్లాలో ఆయా మండలాల్లో పీఎఫ్ కలిగిన వారు సుమారుగా 20 వేల మంది వరకు కార్మికులున్నారు. నాన్ పీఎఫ్ కార్మికులు 5000 , ప్యాకింగ్ బీడీ కా ర్మికులు, బట్టీవాల, చాటన్ వాలా కార్మికులు సుమారుగా 800 మంది ఉన్నారు. వీరు దేశాయి, శివాజీ, చార్‌బాయ్, సురాయ్, సాయిబాబా, ఠాగూర్,వాణి నవశక్తి, ఉత్తమ్ లతో పాట వివిధ కంపెనీల్లో పని చేస్తున్నారు. వీరికి సరిపోయే పని దినాలు కల్పించకపోవడంలో బీడీ యాజమాన్యాలు చొరవ చూపడం లేదనే ఆరోపణలున్నాయి. బీడీ కార్మికులకు సరిపోయే కూలీ రేట్లు చెల్లించకపోవడంతో కూలీ పనులకు వెళ్లే పరిస్థితులు దాపురించాయి. ప్రతి రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు రెక్కలు ముక్కలు చేసుకొని బీడీలు చేసిన తగిన ఫలి తం దక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై 28శాతం జిఎస్టీ విదించడంతో బీడీ పరిశ్రమ మరింత బలహీన పడింది.

నెలలో 15 రోజులు కూడా లేని పది దినాలు

ఒక నెల లో కనీసం 15 రోజుల పాటు పని దినాలు కూడా కల్పించకపోవడంతో తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని బీడీ కార్మికులు వాపోతున్నారు. బీడీలు చుడుతున్న సమయంలో తంబాకు వాసనతో క్యాన్సర్ వ్యాధుల భారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కుటుంబ పోషణ కోసం అన్నింటికీ తెగించి బీడీలు చుడితే తమను అన్ని విధాలుగా అన్యాయాలకు గురి చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బట్వాడాగా కుర్‌కురే ప్యాకెట్లు అంటగడుతున్న దేశాయ్ బీడీ కంపెనీ

బీడీ కార్మికులకు నెలనెలా ఇచ్చే బట్వాడాకు బదులుగా దేశాయ్ బీడీ కంపెనీ తయారు చేసే కుర్ కురే ప్యాకెట్లను బీడీ కార్మికులకు అంటగడుతున్నారు. కుటుంబ పోషనే బరువుతున్న బీడీ కార్మికులకు బలవంతంగా కురుకురే ప్యాకెట్లను అంటగట్టడం పట్ల తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇవేమీ పట్టించుకోని దేశ బీడీ కంపెనీ ప్రతినెల బీడీ కార్మికులకు వారు పనిచేసిన బీడీ వేతనంగా కుర్కురే ప్యాకెట్లను అంటగడుతున్నారు.

అమలు నోచుకోని జీవో 41

బీడీ కార్మికుల కూలీ రేట్లు పెంచడానికి ప్రభుత్వం అమలు చేస్తామన్న జీవో నెం.41ని తుంగలో తొక్కారు. కేవలం గజిట్ వరకే పెట్టి తరువాత చేతులు దులుపుకున్నారు. 2011 లో 32 రోజుల పాటు బీడీ కార్మికులు సమ్మె చేస్తే ప్రభుత్వం, యాజమాన్యాలు దిగివచ్చి అమలుకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. దీంతో సమ్మెను విరమించారు. ఈ జీవో అమలు అయితే బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు రూ. 250 కూలీ రేట్లను చెల్లించాల్సి ఉంటుంది.

మోసాలకు గురవుతున్న బీడీ కార్మికులు

ఎంతో కష్టపడి బీడీలు చుట్టే బీడీ కార్మికులు అనేక మోసాలకు గురవుతున్నారు. సరైన పని దినాలు కల్పించకపోవడంతో పాటు గంపచాట్ పేరుతో అదనంగా నెలకు 18 వందల బీడీలు కార్మికుల నుండి వసూలు చేస్తున్నారు. అందరికీ పిఎఫ్ కార్డులు ఇవ్వడం వల్ల కంపెనీకి నష్టం వస్తుందని సాకుతో 1000 బీడీలకు రూపాయలు కార్మికుల నుండి వసూలు చేస్తున్నారు. నాసిరకం తునికాకు వేసి నాణ్యమైన బీడీలు ముట్ట చెప్పాలనే యాజమాన్యాల ఒత్తిడిలకు తలొగ్గి ప్రైవేటు వ్యక్తుల వద్ద తునికి ఆకు కొనుక్కొని బీడీలు చేసి నష్టపోవాల్సి వస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీరోజు కొన్ని కంపెనీల్లో తూకంలో మోసం చేస్తూ కార్మికులను దోచుకుంటున్నారు.

పాలకులు మారినా మారని బీడీ కార్మికుల బతుకులు

పాలకులు మారిన బీడీ కార్మికుల తల రాతలు మారవడం లేదని కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ ఫలాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. బీడీ కార్మికుల గృహ నిర్మాణం , ప్రభుత్వ వైద్య సౌకర్యాలు, కార్మికుల పిల్లలకు విద్య సౌకర్యం వంటి పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శలున్నాయి. తమ బతుకుల్లో మార్పులు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని పకడ్బందీగా ప్రభుత్వ పథకాలు తమకు వర్తించేలా చూడాలని బీడీ కార్మికులు వేడుకుంటున్నారు.

బీడీ కంపెనీల దోపిడి ఆపాలి



బీడీ కంపెనీలు బీడీ కార్మికులను దోచుకోవడం ఆపాలి. గంపచాట్ పేరుతో నెలకు 18 బీడీలు, కంపెనీ నష్టాల పేరుతో 1000 బీడీలకు ఆరు రూపాయలు మోసం చేసి కార్మికుల నుండి వసూలు చేస్తున్నాయి. దేశాయ్ బీడీ కంపెనీ కార్మికులను పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతుంది. అలాగే ప్రభుత్వం జీవో 41 వెంటనే అమలు చేయాలి. దేశాయ్ బీడీ కంపెనీ అంటగడుతున్న కుర్కురే ప్యాకెట్లపై కార్మిక శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. బీడీ కంపెనీల దోపిడీ ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం.

– బాలమణి, బీడీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు













వాడ వాడలా మేడే వారోత్సవాలు

- కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ
- లేబర్ కోడ్‌ల రద్దు కోసం సమరశీల ఉద్యమం
- త్యాగాలకు, పోరాట తెగువకు చిహ్నం మేడే
- 27 మండలాలు, పారిశ్రామిక వాడల్లో మేడే ఉత్సవాలు
- నవతెలంగాణతో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వాడవాడలా మేడే వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. సికాగో నగరంలో చిందిన రక్తం ప్రపంచ కార్మికుల్ని సంఘటిత పర్చిందన్నారు. 8 గంటల పని విధానం సాధించేందుకు లక్షలాది మంది కార్మికులు పోరాడారని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహెూత్తరమైన పోరాట స్ఫూర్తితో రగిలిన 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అనే నినాదం విశ్వవ్యాప్తమై మారుమోగిందన్నారు. 1886 మే 1న రగిలిన శ్రామిక చైతన్యం స్ఫూర్తితో అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మేడేను జరుపుకుంటున్నామని వివరించారు. అదే స్ఫూర్తితో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లోని ఊరూవాడలతో పాటు పారిశ్రామిక కేంద్రాల్లో పోరాటాల చిహ్నమైన ఎర్రజెండాలను ఎగురవేసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సంఘటిత, అసంఘటిత, పబ్లిక్, ప్రయివేట్ రంగంలోని కార్మికులు, ఉద్యోగులు, శ్రామికులంతా మేడే ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అనాటి నిరంకుశ విధానాలను ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అమలు చేస్తుందన్నారు. 8 గంటల పని పద్ధతిని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతాల్లో తాత్కాలిక కార్మికులతో 12 గంటల పాటు పనిచేయించుకుంటున్నారని తెలిపారు. కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్పొరేట్ శక్తులకు మరిన్ని ప్రయోజనాలు చేకూర్చేందుకు మోడీ కార్మిక వర్గంపై కత్తి ఎక్కుపెట్టారన్నారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం దేశ వ్యాప్తంగా కార్మికులు సంఘటితంగా పోరాటాలు చేయడం కోసం సీఐటీయూ ఐక్య ఉద్యమాలు చేపట్టిందన్నారు. లేబర్ కోడ్‌ల ప్రభావం సంగారెడ్డి లాంటి పారిశ్రామిక ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చట్టాల ద్వారా కల్పించబడిన కార్మిక హక్కులన్నీ హరించడం వల్ల కార్మికులు వెట్టి చేయాల్సి వస్తుందన్నారు. పని గంటలు పెంచడమే కాకుండా కనీస వేతనాల కోసం అడిగే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న స్కీమ్ వర్కలుగా ఉన్న ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఐకేపీ వీఓఎలు, మధ్యాహ్న భోజన కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు, గ్రామ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అందని ద్రాక్షలా మారాయన్నారు. సమయపాలన లేకుండా నిరంతం పనిచేయిస్తున్నారే తప్ప కనీస వేతనాలు, ఇతర సదుపాయాలేవీ కల్పించడంలేదన్నారు. జిల్లాలోని 27 మండలాల్లో 80 శాతం జనాభాకు వివిధ రూపాల్లో సేలవు చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలందడంలేదు. బీమా సదుపాయం, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ వంటి పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలనే డిమాండ్‌తో సీఐటీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. ఐకేపీ వీవోఎలు, పంచాయతీ కాంట్రాక్టు కార్యదర్శులు, మిషన్ భగీరథ కార్మికులు, అంగన్‌వాడీలు దశల వారిగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వాలు వాళ్ల సమస్యల్ని పరిష్కరించడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ట్రాన్స్‌పోర్ట్ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పబ్లిక్, ప్రయివేట్ రంగ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ల సంఘర్ష యాత్ర నిర్వహిస్తే పెద్ద ఎత్తున కార్మికులు స్పందించి పోరాటాలకు సిద్ధమయ్యారన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్వహించిన పాదయాత్రలు, నిరవధిక సమ్మెలు, దీక్షలు, వంటా వార్పు, వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తున్న సీఐటీయూ మేడే వారోత్సవాలను మే 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నాం. సీఐటీయూ అనుబంధ యూనియన్లు, సంఘాలు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరుపుతున్నామన్నారు. ప్రత్యామ్నాయ సంస్కృతిని చాటి చెప్పేందుకు మేడే సందర్భంగా వారం రోజుల పాటు ఆటా-పాటా-సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. మేధావులు, అభ్యుదయ వాదుల ప్రసంగాలిస్తారన్నారు. మేడే 1న జిల్లా వ్యాప్తంగా జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కేంద్రాల్లో ర్యాలీలు, సభలు, సమావేశాలు జరుగుతాయన్నారు. జిల్లాలోని కార్మికులు మేడే వారోత్సవాల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.





మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

– సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ రాయపోల్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను జయప్రదం చేయాలని కార్మికులు రైతాంగం వ్యవసాయ కూలీలు వాడవాడన జెండావిష్కరణలు గ్రామసభలు ప్రదర్శనలు నిర్వహించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య శ్రామిక ప్రజానీకానికి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని శ్రామికులకు రైతాంగానికి ఉపాధి కూలీలకు నష్టం చేసే విధంగా కార్మిక కోడ్ లను, వ్యవసాయ చట్టాలు ,విద్యుత్ సవరణ చట్టం, తెచ్చిందని అన్నారు.ఉపాధి హామీ పథకంలో నిధుల కోత నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు 11 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిన ప్రభుత్వం ప్రజలపై పన్నులు , సెస్ రూపాలలో భారం వేస్తూ దోచుకుంటున్నదని అన్నారు. ప్రజల సొమ్ముతో పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వేలు విమానం రక్షణ శాఖ పరిశ్రమలు బ్యాంకులు రకరకాల పరిశ్రమలను కారు చౌకగా అదానికి కట్టబెట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రామస్వామి, ఎల్లం, భరత్, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.











మేడే స్ఫూర్తితో ఉద్యమాలు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధాలను నిరసిస్తూ మేడే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ ఆపాలన్నారు. వలస కార్మికులను ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం పాలకవర్గాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఎనిమిది గంటల పని దినాల కోసం ఇతర కార్మికుల హక్కుల కోసం చికాగోలో జరిగిన మహత్తరమైన పోరాట ఫలితంగానే ప్రపంచమంతటా కార్మికుల హక్కులు, చట్టాలు సాధించబడ్డాయన్నారు. ఇంత చైతన్యం లేనప్పుడు.. ఇంత టెక్నాలజీ లేనప్పుడు... అక్షరాస్యత లేనప్పుడే పోరాడిన చరిత్ర కార్మికులకు ఉన్నదన్నారు. ప్రస్తుతం కార్మికవర్గం పెను సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. వీటిని కార్మికవర్గం ఎదిరించి పోరాడితేనే కార్మికవర్గానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. లేకపోతే కార్మికుడికి రక్షణ లేదన్నారు. మోడీ గవర్నమెంటు రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులపై దాడి చేస్తున్నదన్నారు. కార్మిక చట్టాల సవరణకు సీఐటీయూ సమరశీల పోరాటం నిర్వహిస్తున్నదన్నారు. కార్మికచట్టాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా మార్చడం దుర్మార్గమన్నారు. 11 కార్మిక చట్టాలు ఇప్పటిదాకా ఎంతోకొంత కార్మికులకు మేలు చేస్తున్నాయని, వాటిని కూడా పూర్తిగా తొలగించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అను కూలంగా మార్చడం సిగ్గుచేటని అన్నారు. సవరించిన బిల్లు రూల్స్ ఫ్రేమ్ చేయదానికి కేంద్రం ప్రయత్ని స్తున్నదన్నారు. వాటిని వాస్తవానికి ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేయాలని ప్రయత్నం చేసిందన్నారు. కార్మికవర్గం ఇప్పటికైనా మేల్కొని రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలపై ఉద్యమం చేయాలన్నారు. ఎనిమిది గంటల పనిదినాల కోసం కార్మికవర్గం పోరాటం చేయాలన్నారు. ఈ దేశంలోని కార్మిక వర్గం ఐక్యం కావాలన్నారు. కార్మికులకు భరోసా కావాలని ఉద్యమాలు జరుగుతున్నాయని తెలిపారు. నేడు కార్మికులకు రక్షణ లేదన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటిత రంగం కార్మిక సంఘాలన్నీ ఏకమై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఆశ, అంగన్వాడి, ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికవర్గం ఐక్యమై పోరాడాలన్నారు.


మేడే శుభాకాంక్షలు
చుక్క రాములు
సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు
జె. మల్లిఖార్జున్
సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు
కె. రాజయ్య
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు
వి.ఎస్. రాజు
జనరల్ సెక్రటరి కిర్బీ
శ్రీనివాస్
వైస్ ప్రెసిడెంట్
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు హార్ధిక శుభాకాంక్షలు
KIRBY BUILDING SYSTEMS INDIA EMPLOYEES UNION
Regd.No. A/T U/74/2012 (Arffliated to CITU)
IDA. Pashamylaram, Sangareddy Dist. Telangana - 502 307


మేడే శుభాకాంక్షలు
SANDVIK EMPLOYEES UNION
CITU
ESTD.1985
ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితె పోయేదేమి లేదు
బానిస సంకెళ్ళు తప్ప అమర వీరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ
దినంగా కార్మికులకు, అధికారులకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు
కార్మిక సోదరులకు
మేడే శుభాకాంక్షలు
శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్
ముత్తంగి
రి. నెం. A-1001
CITU అనుబంధం
పటాన్‌చెరు


CITU
మేడే శుభాకాంక్షలు
1st MAY
HAPPY LABOUR DAY
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి,
పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మిత్రులకు, అధికారులకు హార్ధిక శుభాకాంక్షలు
అభినందనలతో...
చుక్క రాములు
సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు
జె. మల్లిఖార్జున్
సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు
RANE BRAKE LINING LTD. WORKERS UNION
HYDERABAD DIVISON
(Regd. No. A-1394, Affiliated to CITU)
Preganapur (V), Gajwel (M), Dist. Siddipet. (T.S), 502 311
Office H.No. 19-67/16/1, Kushal Nagar, Near New Bus Stand, Siddipet. (Ph. 9490098710)

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 1 మే 2023





నేడే..మేడే

- ముస్తాబైన పారిశ్రామిక వాడలు • ఊరూరా ఎర్ర జెండా పండగ
- మేడేలో కార్మిక, కర్షకులు, శ్రమజీవులు • ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మేడే వారోత్సవాలు

మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను నిర్వహించేందుకు ఊరూవాడన శ్రామికులు, కర్షకులు, కార్మికులు సన్నద్ధమయ్యారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, రైతు, మహిళా, కూలీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు మేడే ఉత్సవాలను నిర్వహించనున్నాయి. అంతర్జాయంగా నిర్వహించుకునే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రమజీవులందరూ మేడే కోసం ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పారిశ్రామిక వాడలు, కార్మిక, ఉద్యోగ సంఘాల కార్యాలయాలు, సంఘం దిమ్మెల వద్ద జెండాలు, తోరణాలు కట్టి ముస్తాబు చేశారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా జరుపుకునేందుకు వామపక్ష పార్టీలతో పాటు వివిధ ట్రేడ్ యూనియన్లు ఏర్పాట్లు చేశాయి. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పటాన్‌చెరు, బొల్లారం, పాశమైలారం, గుమ్మడిదల, జిన్నారం, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, పుల్కల్, హత్నూర వంటి ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల్లో మేడే ఉత్సవాలను జరుకుంటున్నారు. ఆయా కంపెనీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఎగరేసేందుకు ఏర్పాట్లు చేశారు. తోషిభా, కిర్బీ, మహింద్రా మహింద్రా, ఎంఆర్ఎఫ్, సీబీఎల్, యూబీ, క్రౌస్, టీఐడీయూసీ యూబీ వంటి కంపెనీల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మెదక్ జిల్లాలోని రామయంపేట, నర్సాపూర్, తూప్రాన్, మనోహారబాద్, కౌడీపల్లి, మెదక్, సిద్దిపేట గజ్వేల్, ములుగు, మర్కుక్ వంటి ప్రాంతాల్లోనూ వివిధ పరిశ్రమల్లో మేడే వారోత్సవాలు జరుపుకుంటున్నారు. పారిశ్రామిక వాడల్లోనే కాకుండా హమాలీ, ఆశా, అంగన్‌వాడీ, బీడీ, భవన నిర్మాణ, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, ఉద్యోగులు మేడే వేడుకలు నిర్వహించనున్నారు. ఆర్టీసీ, రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం మేడే ఉత్సవాలు జరుపుకుంటున్నారు. వ్యవసాయ కార్మికులు, రైతులు, వృత్తిదార సంఘాలు కూడా మేడే జరుపుతున్నారు.సీఐటీయూ, ఎఐటీయూసీ, ఐఎఫ్‌టీ యూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఎర్రజెండాలు ఎగర వేస్తాయి. ఆయా కేంద్రాల్లో కార్మికులు భారీ ర్యాలీలు నిర్వహి స్తారు. సభలు, సమావేశాలు జరిపి మేడే సందేశాన్ని ఇస్తా రు. సీపీఐఎం, సీపీఐ ఇతర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే జరుపుకునేందుకు పార్టీ కార్యాల యాలను ఎర్రజెండాలు, తోరణలు కట్టి ముస్తాబు చేశారు. వామపక్షాలతో పాటు కాంగ్రెస్, బీఆర్ ఎస్, టీడీపీ పార్టీలతో పాటు అనుబంధ సంఘాలు, ట్రేడ్ యూనియన్లుగా ఉన్న ఐఎన్‌టీయూసీ, బీఆర్ఎస్‌కేవీ, టీఎన్‌టీయూసీ సంఘాలు కూడా మేడే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాయి.

మేడే సభలు, ర్యాలీలు

మేడే సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, సభలు నిర్వహించనున్నారు. ట్రేడ్ యూనియన్లలో బలంగా ఉన్న సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల్లో మేడే సభలు జరుపనున్నారు. పటాన్‌చెరు, జహీరాబాద్, బొల్లారం, సంగారెడ్డి, ఆందోల్ కేంద్రాల్లో మేడే సభలు జరపనున్నారు. సంగారెడ్డి పట్టణంలో మేడే సందర్భంగా భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేశ, సీబీఎల్ కంపెనీ కార్మికులు నిర్వహించే ర్యాలీ, సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు పాల్గొననున్నారు. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ మెదక్, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట కేంద్రాల్లో మేడే ఉత్సవాల్లో భాగంగా ర్యాలీలు, సభలు జరుపనున్నారు. యూనియన్లు, సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఎగురవేసిన తర్వాత కార్మికులందరూ ఆయా కేంద్రాల్లో జరిగే ర్యాలీలు, సభల్లో పాల్గొంటారు. మేడే వారోత్సవాల్లో భాగంగా మేడే సందర్భంగా సంగారెడ్డిలోని కేకేభవన్‌లో మే 1 నుంచి 7వ తేదీ వరకు ఆట, పాట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజు తెలిపారు.

మేడే స్ఫూర్తితో పోరాటాలు

మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలి. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు ఐక్యంగా పోరాడితే కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగం. మేడేను త్యాగాలకు గుర్తుగా ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం మేడే వారోత్సవాలను జరపునున్నాం. ఈ నెల 7 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల్లో మేడే ఉత్సవాల సందర్భంగా ఆటా-పాటా ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నాం. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికుల జీవితాలు దర్భరంగా మారుతు న్నాయి. కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిన మోడీ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం రాబోయే కాలంలో సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తాం.



– జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం, కోశాధికారి కె.నర్సమ్మ

నవతెలంగాణ నర్సాపూర్



ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వారోత్సవాలు వారం రోజులు నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం, కోశాధికారి కె.నర్సమ్మ తెలిపారు. ఆదివారం నర్సాపూర్ సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ ఇతర సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా స్ఫూర్తిని నింపిన పోరాటం చికాగో పోరాటమని గుర్తు చేశారు. పనిగంటలు తాగించాలని తమ న్యాయమైన హక్కులకోసం అనేకమంది ప్రాణత్యాగలు చేసి హక్కులు సాధించుకున్న రోజు మేడే అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్రమోదీ బీజేపీ అధికారంలోకి వచ్చాక చట్టాలను అమలు పరచకపోను వాటిని తొలగిస్తున్నారని మండిపడ్డారు. మే డే స్ఫూర్తిగా పనిచేసే ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . అందులో భాగంగా 7 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నామని మొదటి రోజు మహనీయుల స్తూపం ఏర్పాటు , 2వ రోజు ఆట, పాట, 3వ రోజు చిన్నారులతో ఉపన్యాసాలు, 4వ రోజు కవి సమేళనం , 5వ రోజు మధ్యతరగతి ఉద్యోగస్తులతో సెమినార్, 6వ రోజు నర్సాపూర్ కేంద్రంగా బారి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లిఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాస్ అడ్వకేట్ కో కన్వీనర్ కన్వీనర్ గా వెంకటేష్ కవి, కమిటీ సభ్యులుగా కడారి నాగరాజు, విష్ణువర్ధన్, శేఖర్, పుష్ప, నగేష్, రాములు, అశోక్, మహేష్, సంగీత, అనిత లను ఏనుకున్నారు వారం రోజులు జరిగే కార్యక్రమాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకర్, మాధవి, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలకు సర్వం సిద్ధం

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ- గజ్వేల్



నేడు జరగనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జరపనున్న వారం రోజుల పాటు వారోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు సిద్దిపేట జిల్లా సీఐటీయూ అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఆయా కార్మిక సంఘాలకు, కార్మికులకు ప్రజా సంఘాలకు చర్చించి జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి గ్రామం, ప్రతి పరిశ్రమ ముందు మేడే సందర్భంగా సీ ఐ టీ యూ జెండాలను ఆవిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. కావలసిన ఏర్పాట్లు సాధ్యమైనంతవరకు సమకూర్చినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్, వర్గల్, మర్కుక్, ములుగు, జగదేపూర్, కొండపాక, కుకునూరు పల్లి, తదితర మండలాల్లో ఉన్న పరిశ్రమలు, కార్మిక సంఘాలు, గ్రామపంచాయతీ,మున్సిపల్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత వారం రోజులుగా వివిధ కార్మిక సంఘాలతో కార్యాలయంలో చర్చించామన్నారు. జెండాలను పంపిణీ చేశామన్నారు. గజ్వేల్ పట్టణంలో వారం రోజులపాటు ఆటపాటలు, ఇతర కార్యక్రమాలను వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మే డే ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలను తెల్సుకోడానికి 'గడపగడపకు సీపీఐ'

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే గడపగడకు సీపీఐ అనే పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అన్నారు. పట్టణంలోని భారత్‌నగర్‌లో ఆదివారం ప్రజాపోరు జీపు యాత్ర ప్రారం భించి.. చిన్నహైదరాబాద్, హెూతి బీ.మన్నపూర్, మొగుడంపల్లి, మరయూ అనేగుంట, శేకపూర్, బడంపెట్, కోహిర్‌తో పాటు గురుజువడా, సజ్జపూర్, మచిరెడ్డిపల్లి, పీచేరగడి, ఉగ్గేలి గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించారుఈ ప్రచారంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు మాటాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతూ.. కార్మికుల కడుపు కొడుతున్నద న్నారు. ఎన్నో ప్రభుత్వ రంగాలను ప్రయివేటు పరం చేసి కార్మికు ల కుటుంబాలను రోడ్డున వేసిందని దుయ్యబట్టారు. ఇలాంటి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు 'బీజేపీ కో అట్టావ్.. భారత్ కో బచ్చావ్' అనే కార్య్మ కమంలో భాగంగానే ఇంటి ఇంటికి సీపీఐ కరపత్రంతో ప్రజా పోరు జీపుజాత ప్రచారము చేపడుతున్నామన్నారు. ఈ ప్రచార జీపు జాత ఐదు మండలాల్లో నిర్వహించి మే 3న జహీరాబాద్ పట్టణంలోకి వచ్చి.. ఆర్‌టిసి బస్టాండ్ ముందు బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్.కె.నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావ్, జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దీన్ పాల్గొంటారన్నారు.



బాత్రూంలో అంగన్వాడీ కోడిగుడ్ల నిల్వ

- కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలి
- సీఐటీయూ ఏరియా కన్వీనర్ చిరంజీవి

నవతెలంగాణ-కల్హేర్



అంగన్వాడీకి చెందిన కోడిగుడ్లను బాత్రూంలో నిల్వ చేయించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఏరియా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలోని కల్హేర్ మండలంలోని మార్డి గ్రామంలో అంగన్వాడి సెంటర్‌కు సంబంధించిన గుడ్లను రోజూ వాడుకునే బాత్రూంలో దించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు, పేద చిన్న పిల్లలకు సరఫరా చేయాల్సిన గుడ్లను బాత్రూంలో దించడం హేళనీయమన్నారు. స్థానికంగా టీచర్స్ వారికి సంబంధించిన కార్యాలయంలో మీటింగ్‌కు వెళ్లడంతో.. ఆ గుడ్ల టెండర్ అతను ఇలా గుడ్లను బాత్రూంలో నిల్వకు ఉంచడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఇక్కడ 50 గ్రాముల కంటే తక్కువ బరువున్న గుడ్లను పెడుతున్నారని పలు పత్రికల్లో ఇప్పటికే ప్రచురితమైనా.. అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి



నవ తెలంగాణ-మద్దూరు

అకాల వడగండ్ల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అకాల వడగండ్ల వర్షంతో రైతులు ఆరుగాలం కష్టపడిన పంట నేలపాలు అయ్యి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంట నష్ట సర్వే పూర్తి చేసి ప్రభుత్వం వెంటనే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జక్కుల ఎల్లయ్య రమేష్ మహేష్ ఐలయ్య మల్లయ్య నయ్యర్ తదితరులు పాల్గొన్నారు

బాలిక కిడ్నాప్

నవతెలంగాణ -దౌల్తాబాద్



బాలికను కిడ్నాప్ చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... దౌల్తాబాద్ పట్టణానికి చెందిన సపాయి కార్మికురాలు బార్ల మమత ప్రభాకర్ రెండో కుమార్తె శైలజ(4)ను ఆదివారం 10.30 గంటలకు ఎవరో గుర్తు తెలియని ఆడ ,మగ ఇద్దరు వ్యక్తులు అపహరించారు. తల్లి మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని గోవిందాపూర్, కొనాయపల్లి, ఉప్పరపల్లి, గువ్వలేగి గ్రామాలలో ఆదివారం వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి వారు వేరువేరుగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలు గిట్టుబాటులో కనిపిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అన్నదాతలు దళారులను ఆశ్రమించి మోసానికి గురి కాకూడదని విజ్ఞప్తి చేశారు. రైతులు సురక్షితంగా ఉంటేనే రాష్ట్రం ,దేశం బాగుంటుందన్నారు. అదే మాదిరిగా ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2060 మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు గుడిసె మల్లేశంగౌడ్, కొత్త సురేందర్ రెడ్డి, కలాలి చిత్తారి గౌడ్, ఆల్లి లతా మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యులు రామదోని నాగరాజు గౌడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, సెర్ప్ మండల అధికారి ఆశ కిషన్ ,సిసి బోయిని బాల రాజ్, అన్నదాతలు యాదవ రెడ్డి బాలస్వామి, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే మన్ కీ బాత్

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పీఎం నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రసార కార్యక్రమం ఉపయోగపడుతుందని బీజేపీ కిసాన్ మోర్చా, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,జిల్లాధ్యక్షుడు కొలిపాక రాజు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని దాచారం, దేవక్కపల్లి గ్రామాల్లో పీఎం మోడీ 100వ మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు.బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్

నవతెలంగాణ- గజ్వేల్



పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కారు అని గజ్వేల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి షాదీముబారక్, రైతులకు రుణ మాఫీ, కాకుండా పేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. కొత్త సచివాలయం నిర్మించడం గొప్ప విషయమన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో రూ.100 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి కావస్తుందన్నారు. మిగతా కొన్ని ప్రాంతాల్లో అండర్ డ్రైనేజీ పనుల కోసం మరో రూ.45 కోట్లు ప్రతిపాదన పంపారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలి శెట్టి శివయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్న పేట మండల అధ్యక్షులు జంగపల్లి ఆయిలయ్య, సంజీవ రెడ్డి, బద్దం రాజి రెడ్డి ,కౌన్సిలర్లు భూక్యా సరోజన, పున్న లావణ్య సది, చిత్తారి పద్మ వల్లపు రాజు, మ్యాదర బోయిన శ్రీనివాస్, ముకుంద రెడ్డి, గులాబీల లింగా రెడ్డి, బొంగోని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి లు మ్యాక రమేష్, భాస్కర్ నాయక్, అడ్వకేట్ చిత్తారి రవి, గుర్రాల లింగా రెడ్డి, కేతిరి లక్ష్మా రెడ్డి, వెన్న రాజు, మైదం శెట్టి వీరన్న, ఎస్టీ సెల్ భీక్య నాయక్, కిసాన్ సెల్ శ్రీకాంత్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బూరుగు కిష్ట స్వామి, బండి కుమార్ గౌడ్, వర ప్రసాద్, దేవయ్య, తనుకు ఆంజ నేయులు, లావుద్య జవహర్, బోనగిరి రజిత, స్వరూప, కమల పాల్గొన్నారు.

సీఎం సహా నిధి పేదలకు వరం

నవతెలంగాణ- గజ్వేల్



ముఖ్యమంత్రి కెసిఆర్ సహా నిధి పేదలకు వరం లాంటిదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్యామల మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం పల్లి గ్రామానికి చెందిన మాదగారి సత్యనారాయణకు సీఎం సహా నిధి 60. వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ పథకాలు ప్రవేశ పెట్టలేదని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఐదో వార్డు అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్, హైమద్, రవికుమార్ గౌడ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎం కేసీఆర్‌ను కలిసిన గజ్వేల్ నేతలు



నవతెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ను మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చాంబర్ కి వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్నందున ప్రజలకు అందుబాటులో ఉండాలని కేసీఆర్ సూచించినట్టు తెలుస్తుంది. నియోజకవర్గంలో పార్టీ సూచించిన పలు కార్యక్రమాలను విజయవంతం చేయాలని గజ్వేల్ నేతలకు ముఖ్యమంత్రి పలు సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు

నవ తెలంగాణ -గజ్వేల్



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి హరీశ్‌రావుకు ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నూతన సచివాలయం సందర్భంగా ఆయన చాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ అరిగే అశోక్ సర్పంచ్ బచ్చలి మైపాల్ తదితరులున్నారు.

పేదింటి వధువుకు పుస్తె మెట్టెలు అందజేత

నవ తెలంగాణ రాయపోల్

పేదింటి నవ వధువుకు పుస్తెమట్టెలు అందజేసి పెద్దన్నగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు పాల రామాగౌడ్. రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కూతురు వివాహం చేయడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ పుస్తె మట్టలు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతూర్ గ్రామానికి చెందిన నిరుపేద దమ్ము రాజమణి రాజు దంపతుల కూతురు అశ్విని వివాహానికి పుస్తె మట్టెలు అందజేయడం జరిగిందన్నారు.నిరుపేద కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలబడే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. సంపదలు ఉన్నవారు గొప్ప వారు కాదని ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వారే గొప్పవారిగా మిగిలిపోతారని పేర్కొన్నారు. మానవత్వాన్ని మించిన దైవం ఏదీ లేదని, పేద కుటుంబాలకు తోడునీడగా నిలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సంతోష్, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామస్తులు బాల నరసయ్య, ఇస్తారి, రాజయ్య, రాజు, బాబు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీగిరిపల్లి శ్రీనివాస్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో చెక్కలి రాములు, శ్రీగిరిపల్లి కృష్ణ, రాజు మల్లయ్య, కొండనోళ్ల నర్సింలు, తదితరులున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ -దౌల్తాబాద్

భారతీయ జనతా పార్టీ దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షులు రంజిత్ గౌడ్ తమ్ముడి వివాహ వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్, ఉపాధ్యక్షుడు స్వామి, సూరంపల్లి ఉప సర్పంచ్ బొల్లం స్వామి, బిజెపి సీనియర్ నాయకులు సరువు గారి భూపాల్ రెడ్డి, రామస్వామి గౌడ్, ముత్యాల శ్రీనివాస్, చెంబ సారి మల్లేశం ముత్యాల చంటి పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి



నవ తెలంగాణ- దౌల్తాబాద్



మండల కేంద్రమైన దౌల్తాబాద్ ఆర్యవైశ్య సంఘం ధర్మశాలలో ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. వాసవీమాతకు పాదాభిషేకం, కుంకుమ అర్చనలు చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగము ప్రధాన కార్యదర్శి పబ్బ మాధవ అశోక్, టౌన్ అధ్యక్షులు గంప రవి ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు పబ్బా అశోక్, సుపునూర్ ఆంజనేయులు, మురికి శ్రీనివాస్ ,జిల్లా శ్రీనివాస్ సముద్రాల శ్రీశైలం, అయిత వీరేశం పాల్గొన్నారు.

నవ తెలంగాణ – సిద్దిపేట: వాసవి మాత జయంతోత్సవ సందర్భంగా పట్టణంలోని వైశ్య భవన్ లో వాసవి క్లబ్, వైశ్య భవన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలను, హెూమాలను నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవ్ పూర్ గవర్నమెంట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం కన్నుల పండుగగా జరిగింది. 2002-2003 విద్యాసంవత్సరంలో పదోవ తరగతి చదివిన విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం విద్యాసంవత్సరంలో పదోవ తరగతి చదివిన విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం జగదేవ్‌పూర్‌లోని ఎస్వీఎన్ ఫంక్షన్ హాల్లో కలుసుకుని ఆప్యాయంగా ఒకరిని ఒకరు పలకరించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నారాయణ రామస్వామి నరసింహ చారి లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకట్ రమణ సికింద్ శ్రీనివాస్ రెడ్డి వెంకన్న గురువుల మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మరోసారి విలువైన వారి మాటలు స్వీకరిస్తు నెమరు వేసుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులను పూలమాలవేసి శాలువతో సత్కరిస్తూ మెమెంటోలు అందించి ఘనంగా గౌరవించారు. కార్యక్రమంలో 2022 2023 పూర్వ విద్యార్థులు ప్రవీణ్ చారి బాల బ్రహ్మాచారి శివ దాస్ మహేష్ మనోహర్ వెంకట్ గౌడ్ భాస్కర్ సిద్దు జయపాల్ రెడ్డి కర్ణాకర్ శ్రీనివాస్ కరుణాకర్ రమేష్ కరుణాకర్ రెడ్డి నరసింహారావు సతీష్ హైమాద్ శ్రీకాంత్ చంద్రశేఖర్ నగేష్ రంగయ్య బీరప్ప బాలమణి భాగ్యలక్ష్మి సువర్ణ హైమధ రహనా జహీదా సంతోష వాణి నిర్మల పుష్ప జ్యోతి ఉన్నారు అందరూ కలిసి ఆనందంగా సంతోషంగా డాన్సులతో కేరింతలు చేసుకుంటూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముగించారు.

నవతెలంగాణ 14
సంగారెడ్డి
సోమవారం 01 మే 2023



నూతన సచివాలయ ప్రారంభోత్సంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఆదివారం సీఎం కేసీఆర్ ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నూతన సచివాలయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నూతన సచివాలయం నిలుస్తున్నదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన సచివాలయం ప్రారంభోత్సవ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం పటాన్‌చెరులో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రతిపత్తిని చాటిచెప్పే విధంగా సీఎం కేసీఆర్ సచివాలయాన్ని నిర్మించడంతో పాటు, దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర సచివాలయానికి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నామకరణం చేయడం జరిగిందరన్నారు.



జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు(మే 1నుంచి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. యం.రమణకుమార్ తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది.. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూ డదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



మల్లికార్జునస్వామి జాతరలో పులి మామిడి రాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

మండలంలోని తాళపల్లిలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి వారి జాతర మహోత్సవాల్లో పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పులిమామిడి రాజు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను గ్రామస్తులు మేళతాళాలతో ఘనంగా ఆహ్వానించారు. ఆలయ కమిటీ పెద్దలు రాజన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాళపల్లి గ్రామ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయకమిటీ వారు ఆహ్వానించి నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యలతో ఉండాలని ఆ స్వామి అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పీఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



యువకులకు వాలీబాల్ కిట్ అందజేత

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని గోవిందరాజ్‌పల్లి గ్రామంలో యువకుల అభ్యర్థన మేరకు సునితమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ కిట్ పంపిణీ చేసినట్టు ఆ సంస్థ అధ్యక్షులు బి.వి.శివశంకర్ రావు తెలిపారు. క్రీడాకారులు కఠోరమైన సాధనతోనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించవచ్చని, క్రీడలు మానసిక ఫిజికల్ ఫిట్నెస్‌కు ఎంతగానో దోహదపడతాయన్నారు. హత్నూర మండల క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఎంపికై మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. హత్నూర మండలంలో ఉన్న క్రీడాకారులకు సునితమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత రాజు, శ్రీశైలం, కృష్ణ, సాయి, యువకులు పాల్గొన్నారు.



కె.వి.కెలో ప్రధానమంత్రి 100వ మన్ కీ బాత్

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని దిడిగి గ్రామ పరిధిలో గల కెవికెలో ప్రధానమంత్రి 100వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రైతులకు వినిపించినట్టు కెవికె శాస్త్రవేత్త స్నేహలత తెలిపారు. ఆదివారం డిడిఎస్ కెవికెలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ వినిపించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసి దాని ద్వారా మహిళా రైతులకు వినిపించడం జరిగిందన్నారు. దీంతోపాటు బేటి బచావో బేటి పడావో పట్టణాల పరిశుభ్రత లాంటి అనేక కార్యక్రమాలపై మహిళా రైతులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, డిడిఎస్ కెవికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని నరేంద్ర నగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన శ్రీ హనుమాన్ లక్ష్మణ సహిత సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన దేవాలయాల నిర్మాణాల ద్వారా ప్రతి ఒక్కరిలో దైవచింతన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న విగ్రాం శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరిగిన బి.రాజ్ కుమార్ నూతన గృహ ప్రవేశం, కుమారుల నూతన వస్త్రధారణ వేడుకల్లో విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అబ్బెంధా సర్పంచ్ సుదర్శన్ పటేల్, మాధవరావు, కేజీకేఎస్‌టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంజా గౌడ్, మహంకాళీ కృష్ణమూర్తి, జిన్నా అశోక్, లోకేష్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లిలో 8, 9, 10 వ తేదీల్లో జరిగే రేణుక ఎల్లమ్మ జాతర సంబంధించిన పోస్టర ను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రమేష్ గౌడ్ ఆవిష్కరి ంచారు. ఈనెల 8వ తేదీన యజ్ఞం, 9 వ తేదీన అమ్మవారికి బోనాలు, 10వ తేదీన అమ్మవారికి కళ్యాణం వంటి కార్యక్ర మాన్ని నిర్వహిస్తారన్నారు. కల్లుగీత కార్మిక సంఘం కార్మికులు సంఘ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ తుదిరాత పరీక్ష

- జిల్లాలో 99.13 శాతం హాజరు
- పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూటుమెంటు బోర్డు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ తుదిరాత పరీక్ష ఆదివారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా ఎస్పీ రమణ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు



చేయించడంతో పాటు, స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో 3,368 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 3,339 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 29 మంది పరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. పోలీస్ కానిస్టేబుల్ తుది రాత పరీక్ష ప్రశాంతంగా ముగియడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.

పరీక్షలో తల్లి.. ఎస్సై ఒడిలో చిట్టితల్లి



పోలీస్ కానిస్టేబుల్ తుది రాత పరీక్షలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళశాల సెంటర్‌కు ఓ మహిళ తన చిన్నారిని తీసుకుని వచ్చింది. భర్త వద్ద ఆ చిన్నారిని వదిలి ఆమె పరీక్ష రాయడానికి లోపలికి వెళ్లింది. అయితే కాసేపటికే ఆ చినారి వెక్కి, వెక్కి ఏడ్వ డంతో.. అక్కడే ఉన్న మహిళా ఎస్ఐ పూలాభాయ్ వెంట నే ఆ చిన్నారిని ఎత్తుకుని లాలిం చింది. దీంతో ఆ ఎస్సై చూయించిన మాతృత్వాతానికి అందరూ ప్రశంసించారు.

గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

- క్రీడాకారులకు సంపూర్ణ సహకారం : నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-జోగిపేట

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆందోల్-జోగిపేట మునిసిపాల్టీ 12 వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాగా ఆయనకు జోగిపేట పట్టణంలో యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికి క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. క్రీడాకారులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించడంతో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారన్నారు. తెలంగాణ నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఎన్నో మెడల్స్ సాధించారని వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు కష్టపడి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమి చెందినంత మాత్రాన అధైర్య పడవద్దని సూచించారు. గ్రామీణ క్రీడాకారులకు తాను సంపూర్ణ సహకారం అందించి ప్రోత్సహిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ క్రీడా అయిన కబడ్డీ టోర్నమెంట్ ని నిర్వహించడం అభినందనీయమని.. కబడ్డీ టోర్నమెంట్‌ని



నిర్వహి స్తున్న కౌన్సిలర్ నాగరాజు ముదిరాజ్ ని అభినందించారు. విజేతలకు ఎన్ఎంఆర్ యువసేన తరపున నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. నీలం మధు ముదిరాజ్ సౌజన్యంతో టోర్నమెంట్ విజేతగా నిలిచిన జట్టుకు రూ.40,000, ద్వితీయ స్థానానికి రూ.20,000, తృతీయ, చతుర్థ స్థానాలకు రూ.10,000 నగదు బహుమతులు అందించనున్నట్లు ప్రకటించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను తిలకించారు. ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. నారా యణ, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, ఏజిపి హరి నారాయణ వర్మ, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ రెడ్డి, కృష్ణ గౌడ్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు రంగ కిషన్, కోచ్ జుట్టు వరప్రసాద్, జుట్టు మహేష్, జై హనుమాన్ యూత్ సభ్యులు రాకేష్, మహేందర్, భాను, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకేపీ వీఓఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తమ 14 రోజులుగా ఐకేపీ వీవోఏలు సమ్మె చేస్తున్న విషయం విధితమే. అయితే సంగారెడ్డిలో వీవోఏలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఆదివారం సందర్శించి.. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలు సమస్యల పరిష్కారం కోసం నిరవధికంగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వీఓఏల వ్యక్తి ఖాతాల్లో వేతనాలు వేయాలని కోరారు. ఎస్‌హెచ్‌జీ, వీఏ లైవ్ మీటింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. రూ.10 లక్షల ఆరోగ్య, సాధారణ బీమా సౌకర్యాలను కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సంఘటితంగా పోరాడాలని.. ఈ పోరాటానికి సీపీఐ(ఎం) ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు, నాయకులు కృష్ణ, మహిపాల్, ఐకేపీ వీవోఏలు పాల్గొన్నారు.

కోహీర్ : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఐకేపీ వీవోఏలు చేసిన నిరవధిక సమ్మెలో సీఐటీయూ రాకుల్ కర్మాగార కంపెనీ జనరల్ సెక్రటరీ నారాయణ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేండ్లుగా సేవలందిస్తున్న వీవోఏలను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారిసమస్యలను పరిష్కరించాలన్నారు.

మడివాలప్ప మచిదేవ విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో ఆదివారం మడివాలప్ప మచిదేవ విగ్రహాన్ని శ్రీ దత్తగిరి ఆశ్రమం 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, రాజయోగ పీఠం రాచయ్య స్వామిలు ఆవిష్కరించి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మడివాలప్ప మచిదేవ అడుగుజాడల్లో నడవాలన్నారు. భక్తులకు గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు శాలువా పూలమాలతో గ్రామ రజక సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వినీల నరేష్, ఎంపీటీసీ సంగీత గుండప్ప, గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్,మాజీ ఎంపీపీ హనుమంత్ రావు పాటిల్,ఎంపిటిసి శంకర్ పాటిల్,మండల భరాస మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, రజక సంఘం నాయకులు అల్గోల్ బక్కన్న,శివకుమార్,సంగన్న, సంగమేశ్వర్, గ్రామస్తులు డి నాగేష్ పాటిల్, డి వీరశెట్టి,బాబు మియా, ఎమ్ శంకర్,కే రామయ్య, పెద్దగొల్ల బసంతి తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి మహోత్సవంలో నీలం మధు

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్‌లోని న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్‌లో ఆదివారం విశ్వకర్మ సంఘం నిర్వహించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 17 వ శతాబ్దంలో కాలజ్ఞానలను బోధించిన సాక్షాత్తు దైవ స్వరూపుడు బ్రహ్మంగారు అని అన్నారు. ఆయన భవిష్యత్తు గురించి చెప్పిన చాలా విషయాలు నిజమయ్యాయన్నారు. విశ్వకర్మల దైవ స్వరూపుడైన బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు విశ్వకర్మ సంఘం చైర్మన్ కృష్ణమూర్తి చారి, నారాయణ చారి,



రవి చారి ప్రెసిడెంట్, మధు చారి వైస్ ప్రెసిడెంట్, శివకుమార్‌చారి, బ్రహ్మచారి, భిక్షమా చారి, వీరేశలింగం చారి, గోపాల్‌చారి, బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి, గణేష్, కృష్ణమాచారి, రాజేష్‌చారి, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కళలకు వేదికగా పటాన్‌చెరు



- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- జాతీయ సాహిత్య సంబరాలు ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యా, వైద్యం, క్రీడారంగాలతో పాటు సాంస్కృతిక కళలకు పటాన్‌చెరును వేదికగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరులో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సాహిత్య సంబరాలు, సాహిత్య యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. జాతీయస్థాయి కవుల సమ్మేళనానికి పటాన్ చెరు వేదికగా నిలవడం అభినందనీయ మన్నారు. నేటి తరం విద్యా విధానంలో కళల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కవులు, కళాకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు నగేష్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, రాజు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కవులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాలని.. భవిష్యత్తు అంతా యువతరానిదేనని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని మండే మార్కెట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన యువకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేసమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీరంగూడ కమాన్ నుండి సభ స్థలి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ సాధనతో పాటు బంగారు తెలంగాణ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక సంస్కరలు చేపట్టడం మూలంగా వేలాది పరిశ్రమలు తెలంగాణలో ఏర్పాటు కావడంతో పాటు లక్షల సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తునాయన్నారు. యువత పెడదారి పట్టకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని విజ్ఞప్తి



చేశారు. రాష్ట్రంలో మతతత్వ రాజకీయాలకు పాల్పడుతూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో తెలంగాణలో ప్రతిపక్షాలకు స్థానం ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహా గౌడ్, అయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని పుట్టినరోజు వేడుకల్లో ఫుడ్ పాయిజన్

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా డిగ్రీ మహిళా కళాశాలలో ఓ విద్యార్థిని పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థిని ఇంటి నుంచి తీసుకొచ్చిన మటన్, సేమియాలు తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం విధితమే. కాగా ఆ విద్యార్థులు ప్రస్తుతం కోలుకుంటున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆరిఫా తహసిన్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మహిళా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని వైష్ణవి జన్మదినం సందర్భంగా తన తల్లి లావణ్య మటన్, సేమియాను ఇంటి వద్దనే వండుకుని కళాశాలకు తీసుకొచ్చింది. ఆ ఆహారాన్ని వైష్ణవి డిగ్రీ మొదటి సంవత్సరానికి చెందిన తన స్నేహితులతో కలిసి తినగా.. సుమారు 14 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలతో ఇబ్బంది పడ్డారు. శనివారం ఉదయం ప్రిన్సిపల్ దృష్టికి తీసుకురాగా ఆమె వెంటనే సమీపంలోని మునిపల్లి పిహెచ్‌సికి తరలించారు. అక్కడ వైద్య సేవలందించిన పరిస్థితి మెరుగుప డకపోవ డంతో సంగారెడ్డిలోని జిల్లా ఆసుపత్రిలో చేర్పించరు. అక్కడి వైద్యులు అందరికీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అవసరమైన వారికి సెలైన్ పెట్టారు.



విద్యార్థులకు అదనపు కలెక్టర్ పరామర్శ

నవతెలంగాణ-సంగారెడ్డి

అస్వస్థతకు గురై సంగారెడ్డి ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతున్న బుదేరా సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులను ఆదివారం ఆసుపత్రికి వెళ్లి అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ అనిల్, రెవెన్యూ డివిజనల్ అధికారి నగేష్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ..

అస్వస్థతకు గురై సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను అందోలు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడ డాక్టర్లను విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులపై వారిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి విద్యార్థులు త్వరలో కోలుకునే విధంగా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఆర్‌సిఓ భీమయ్య,స్థానిక ప్రిన్సిపాల్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలి

- ఎకరానికి రూ.25,000 నష్టపరిహారం ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవరెడ్డి

నవతెలంగాణ- సదాశివపేట

అకాల వర్షాలకు నష్టపోయిన ఉల్లి రైతులకు రూ.25వేల చొప్పున నష్టపరిహారం అందించి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.యాద వరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని మెలిగిరిపేట్ గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న ఉల్లి పంటలను ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండ్రో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ముఖ్యంగా చేతికొచ్చిన ఉల్లి పంట నీట మునిగి కుళ్లిపోతున్నదన్నారు. వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర



స్థాయిలో పరిశీలించి.. ఎకరాకు రూ.25000చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేని యెడల రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అశోక్, రైతులు మొగులయ్య, అంతమ్మ, పెంటయ్య, ఉషయ్య, నర్సింలు, యేసెబు, అంతయ్య, దావీదు పాల్గొన్నారు.

ఆ వందమంది ఎమ్మెల్యేలు ఎవరూ.?



నవతెలంగాణ-జహీరాబాద్

దళితబంధు పథకంలో డబ్బులు వసూలు చేసిన 100 మంది ఎమ్మెల్యేలు ఎవరో వారిని తక్షణమే భర్తరఫు చేయాలని జిల్లా ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జహీరాబాదులోని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ మాతంగి చిరంజీవితో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి అనేది ఒక రాష్ట్రానికి ప్రతినిధి అని.. వారు మీడియా ముందు మాట్లాడే భాష, అందులోని నిజాన్ని యావత్తూ రాష్ట్రం, అదేవిధంగా దేశం గమనిస్తూ ఉంటుందన్నారు. రెండు రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి తన మానస పుత్రికయైన దళితబంధు పథకాన్ని ఆసరా చేసుకుని తన ఎమ్మెల్యేలలోని వందమంది అవినీతికి పాల్పడినట్లు, వారి చిట్టా యావత్తూ తన వద్ద ఉన్నట్టు మాట్లాడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన మాటలను ఎమ్మెల్యేలెవరూ ఇప్పటి వరకు ఖండించలేదంటే ఆ మాటలు వాస్తవమని రుజువు అయిపోయిందన్నారు. 'ఆ వంద మంది ఎమ్మెల్యేలు ఎవరూ.?' అనేది బహిర్గత పరచి, కేసీఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఇట్టి నిరసన కార్యక్రమంలో ఎమ్మెస్పీ, ఎమ్మార్పియస్ నాయకులు ఉల్లాస్, రాజు, బబ్లూ, సుకుమార్, సురేష్, మహేందర్, ప్రభాకర్, చిన్న, కిషోర్, రజీని, శ్రీను, జైసింగ్, నరేష్, జలీల్, చిలపల్లి శ్రీనివాస్, ముజమ్మిల్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

న్యాల్కల్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కుమారుడి వివాహ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవ రెడ్డి పాల్గొని.. వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ అశోక్‌రెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి,



ప్రభాకర్ రెడ్డి, దత్తురెడ్డి అడ్వకేట్, ఫణిందర్ రెడ్డి, రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, అల్లాభక్షి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
సోమవారం 01 మే 2023



దళిత బంధు పథకం పై సినిమా షూట్



నవతెలంగాణ-నిజాంపేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంపై ప్రశంసలు కురుస్తున్న తరుణంలో నిజాంపేట మండలం రాంపూర్ గ్రామ దళిత బంధు పథకం కింద 20 మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం జరిగింది. ఆదివారం ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో లబ్ధిదారుల జీవిత స్థితిగతులు పథకం ఉద్దేశాలపై సినిమా షిట్ నిర్వహించారు. దళిత బంధు దళిత కుటుంబాలకు గొప్ప వరంగా కొనసాగుతుందని దళిత బంధు పథకం అభివృద్ధితో ఇంకా ముందుకు వెళ్లాలని కొనియాడారు. ఈ సినిమా షూట్ వల్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ బాధ్యులు వీరేశం నిజాంపేట ఎంపీపీ సిద్దరాములు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ నరసయ్యగారి విజయ్ వెంకటస్వామి గౌడ్, జెల్లా లక్ష్మణ్ లబ్ధిదారులు బాలరాజు కుమ్మరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన సచివాలయ ప్రారంభోత్సవంలో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల్లారా ఏకం కండి



నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రపంచ కార్మిక వర్గానికి సీఐటీయూ తరపున సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ మేడే శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ పట్టణంలోని కేబుల్ కిషన్ భవన్‌లో ఆమె మాట్లాడుతూ కార్మికులందరు ఏకం కావాలని కోరారు. శ్రామిక వర్గ హక్కులను సాధించడం కోసం, ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరులకు మేడే సందర్భంగా నివాళులర్పించారు. అంతేకాక ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల కోసం పోరాడుతూ ప్రాణాలర్పించిన కార్మికులందరికీ, అలాగే వర్గ దోపిడీ నుంచి వారి విముక్తి కోసం పోరాడిన వారందరికీ కూడా సీఐటీయూ శిరస్సు వంచి నివాళులర్పిస్తుందన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభోత్సవంలో మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఛాంబర్‌లో చైర్‌పర్సన్ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెదక్‌లో నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్దంగా మెదక్ కలెక్టరేట్ నూతన భవన ప్రారంభోత్సవానికి రావాలంటూ ఆహ్వానం పలికారు.

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



నవ తెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన కొప్పు పుల్లమ్మ బాలయ్య దంపతుల కూతురు అక్షిత వివాహానికి .ఆదివారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ తన వంతు సాయంగా పేదింటి వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపులి శంకర్, మాసాయిపేట గంగాధర్, శ్రీనివాస్ పెద్దపులి విష్ణు ,సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బైరాన్‌పల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 2002-2003 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు వచ్చి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం మర్చిపోలేనిది అని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా శాలువా మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోయిన ఫోన్ సీఈఐఆర్‌తో స్వాధీనం



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ సైట్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను త్వరితగతిన తిరిగి స్వాధీనం చేయవచ్చునని ఎస్ఐ ప్రవీణ్ రాజు తెలిపారు. ఈ నెల 27న ఇద్దరు బాధితులు తమ ఫోన్లను పోగొట్టుకుని సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయగా 29న ఒకటి,నేడు ఒకటి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదుదారులకు ఎస్ఐ ప్రవీణ్ రాజు ఆదివారం ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నట్లయితే వెబ్ సైట్ ద్వారా లాగిన్ అయి ఫిర్యాదు చేయవచ్చునన్నారు.స్వతహగా ఫిర్యాదు చేయడానికి అవగాహన లేనివారు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.ఫోన్లు పోగొట్టుకున్న వారికి ఈ వెబ్ సైట్ ఎంతగానో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మీర్జా యూనస్ బేగ్,పోలీస్ సిబ్బంది శ్రీనివాస్,అశోక్,నవీన్ ఉన్నారు.

100 మంది భక్తులకు భద్రాచల తలంబ్రాలు అందజేత



నవ తెలంగాణ -గజ్వేల్

భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను గజ్వేల్ పట్టణంలోని కృష్ణాలయంలోని రామాలయంలో ఆదివారం 100మందికి పైగా భక్తులకు తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి నుండి వందలాది భక్తులు గోటి తలంబ్రాలలో గత నెలలో పాల్గొన్నారు. వీరందరికి కూడా ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగిందన్నారు. తలంబ్రాల పవిత్రత అందరూ తెలుసుకోవాలన్నారు. కృష్ణాలయ అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష పొందకుండ భద్రాచలం నుండి మాకు తీసుకొచ్చి ఇవ్వడం ఆయన భక్తికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో: ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, ధార రాంచంద్రం, దశరతం, రాచకొండ శ్రీను, సుందర సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ గోపాలకృష్ణ విగ్రహం ప్రతిష్ఠ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో కృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ గోపాల కృష్ణ విగ్రహ ప్రతిష్ట, నవగ్రహాల పూజ, హెూమం నిర్వహించడం జరిగింది. భగవద్గీత అధ్యయను డాక్టర్ జల్లిపల్లి బ్రహ్మం ప్రవచనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తనయుడు శ్రీనివాస్ రెడ్డి, కత్తి కార్తిక గౌడ్ ఆదిబాల కృష్ణ, ఇమ్మడి కిషన్, శ్రీశైలం, ఐతే వీరేశం, టైలర్ రమేష్, ఆది శివరాములు, తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి రేషన్ కార్డు .. తనయులకు గ్రీన్ కార్డులు

నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం మొదట్లో దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి రేషన్ కార్డులు పంపిణీ చేయాలనే నిబంధనలు ఉండేటివి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధనవంతుడు పేదవాడు అనే భేదం లేకుండా, ప్రభుత్వ ఉద్యోగికి తప్ప , ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటికీ రేషన్ కార్డు లేక గ్రామాలలో పట్టణాలలోఎన్నో కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నారు. వారు కిరాణా షాపులలో రూ.30కు కిలో బియ్యం చొప్పున కొనుక్కొని కాలం గడుపుతున్నారు. రోజువారి కూలీ పని చేసుకునే అడ్డ కూలీలు కిరాణా షాపులలో అధిక ధరలకు తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు వారి గురించి పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ షాపులలో బియ్యం తినలేక కొందరు బయట మార్కెట్లలో అమ్ముకుంటున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని గ్రామాలలోని ప్రజలు కొందరు ఇతర దేశాలలో అమెరికా, కెనడా, సింగపూర్ మలేషియా లాంటి దేశాలలో నివసిస్తున్న వారికి అక్కడ గ్రీన్ కార్డుల అవకాశాలు అక్కడి ప్రభుత్వాలు కల్పించినాయి. కానీ వారి తల్లిదండ్రులకు ఇక్కడ రేషన్ కార్డులు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి ఇక్కడ కోట్లలో ఆస్తులు ఉన్నప్పటికీ ఆహార భద్రత కార్డు ఉన్నది. కానీ రేషన్ షాపు బియ్యాన్ని మాత్రం తినడం లేదు వారు కిరణా షాప్‌లో అమ్ముకుంటున్నారు. దాదాపు పది సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి రేషన్ కార్డులు సరఫరా చేయడం లేదు. ఈ దేశంలో ఉన్నవాడికి అన్ని సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నవి. కానీ పేద వాడికి ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. పేద వాడు పేదవాడుగానే జీవిస్తున్నాడు . దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికే రేషన్ కార్డులు అందజేసి దారిద్ర రేఖకుఎగువన ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు తొలగించినట్లయితే దేశం పురోగతి సాధిస్తుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులను అసలైన పేదలకు అందజేయాలని



గ్రీన్ కార్డులు కలిగిన కుటుంబాలకు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులే

నవతెలంగాణ-పాపన్నపేట

34 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులంతా ఒకచోట కలుసుకొని చెప్పుకోలేని మధుర అనుభవాలు స్మృతులను గుర్తు చేసుకున్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం 1988-89 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం మంజీర గార్డెన్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిర పడ్డ విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమానికి హాజరై చిన్న నాటి మధుర జ్ఞాపకాలు పంచుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. చదువుకునే రోజుల్లో చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు.....వారితో కలిసి ఆడిన ఆటలు...చిలిపి చేష్టలు అవన్నీ ఓ మధుర క్షణాలు. ఉపాధ్యాయుల మార్గదర్శకం తమ జీవితాలను ఏ విధంగా తీర్చిదిద్దిందో వివరించారు. చదువు చెప్పిన గురువులను సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విట్టల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే మహేందర్ రెడ్డి, కోటయ్యఆనాటి ఉపాధ్యాయులు జగ్గారెడ్డి, బిచ్చయ్య, సుదర్శన్, ప్రభాకర్, జనార్దన్, లింగమూర్తి,తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ, ఆనంద జీవితాన్ని గడుపుతున్నారన్నారు. పూర్వ విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట సర్పంచ్ టి గురుమూర్తి గౌడ్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విట్టల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే మహేందర్ రెడ్డి, కోటయ్య, ఆనాటి ఉపాధ్యాయులు బుచ్చయ్య, సుదర్శన్, జనార్ధన్, ప్రభాకర్,



జగ్గారెడ్డి, లింగమూర్తి, పూర్వ విద్యార్థులు కల్లేటి సంగమేశ్వర్, పోతేదార్ దుర్గాప్రసాద్, బి కొండ రాములు, యు నరసింహులు, రామవరపు వెంకటేశం, పి శ్రీనివాస్, డి అనురాధ, బి మంజుల, కే పద్మ, విజ్ఞాన ప్రసూన, కే వినోద, కే అన్నపూర్ణ, శ్రీశైలం, పి సుదర్శన్ రావు, వెంకటేశ్వరరావు, ఏ చంద్రశేఖర అప్ప, డి విఠల్ రావు, గన్ను కిషన్, కోడుపాక వెంకటేశం, కే మహేందర్ గౌడ్, ఎండి రజాక్, తడకల యాదగిరి, మల్లంపేట శ్రీనివాస్, బద్దాపురం సంగమేశ్వర్, సయ్యద్ అస్రార్ మొయినొద్దీన్, బేతయ్య, పి కృష్ణ, జహంగీర్, పాండు పోచయ్య, శర్మన్, దుర్గయ్య కుర్మ రాములు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా యువత ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

మల్కాపూర్‌లో 357,
కూచారంలో 263 వారాలుగా స్వచ్ఛభారత్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)





గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామ యువతతో పాటు నాయకులు స్వచ్ఛభారత్‌లో పాల్గొని గ్రామాల అభివృద్ధిలో పాలు పంచుకుంటున్నారు. తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో మేకిన్ మల్కాపూర్ యువత చేపట్టిన స్వచ్ఛభారత్ 357 వారాలకు చేరుకోగా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలోని నేచర్ ఐకాన్ యూత్ చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాలు 263 వారాలకు చేరుకున్నాయన్నారు. మల్కాపూర్ గ్రామంలో మేకిన్ మల్కాపూర్ యువతతో కలిసి గ్రామ సర్పంచ్ మహదేవి, ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్‌లు గ్రామంలోని ఆరవ వార్డులోని దుర్గామాత ఆలయం వద్ద సీసీ రోడ్లను చీపుర్లతో ఊడ్చడంతో పాటు సమీపంలో ఉన్న మొక్కలకు పాదులను తీసి నీటిని పోశారు. మల్కాపూర్ గ్రామంలో గతంలో ఉన్న కలెక్టర్ రోనాల్డ్ రోస్ యువతలో స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు మేకిన్ మల్కాపూర్ యువత స్వచ్ఛభారత్ చేపట్టి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారు. వారికి తోడుగా గ్రామ సర్పంచ్ మహదేవి, ఉపసర్పంచ్ ఆంజనేయులు కలిసి గ్రామాభివృద్ధి కోసం స్వచ్ఛభారత్‌ను కొనసాగిస్తు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. మల్కాపూర్‌ను ఆదర్శంగా తీసుకున్న మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపట్టింది. గత 263 వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ మండలంలోనే ఆదర్శంగా ఏర్పడింది. నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు ఆదివారం స్థానిక గ్రామీణ హరిత వనం పార్క్‌లో చేపట్టారు. ఈ సందర్భంగా పార్క్‌లోని మొక్కల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, మొక్కల వద్ద నీరు నిలిచే విధంగా పాదులను తీశారు. నేచర్ ఐకాన్ యూత్ చేపడుతున్న స్వచ్ఛభారత్‌లో ప్రభుత్వ పథకాలను, గ్రామ వీధులలో చేపట్టే పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట, రజాక్ పల్లి, గ్రామాలలో ఆదివారం కల్వకుంట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు . .అనంతరం నస్కల్, రాంపూర్,నందగోకుల్, జడ్ చెరువు, నగరంతండా, గ్రామాలలో రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మండల ఎంపిపి సిద్ధరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ రైతుల పక్షపాతిగా ఉంటున్నారని. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద గోకుల్ సర్పంచ్ బాల్ నరసవ్వ, నస్కల్ సర్పంచ్ కవిత , జడ్చెరువు తాండ సర్పంచ్ అరుణ్ కుమార్, నగరం సర్పంచ్ గేమ్ సింగ్, ఉప సర్పంచులు తీగల జ్యోతి, సత్యనారాయణ గౌడ్, కల్వకుంట సీఈఓగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వెంకటస్వామి గౌడ్, , రామచంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, జీడి నారాయణగౌడ్, లక్ష్మణ్ గౌడ్, నస్కల్ రైతు సమన్వయ సమితి సభ్యులు నరసయ్యగారి విజయ్, నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోనె మైసమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

గోనె మైసమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు పట్టు వస్త్రాలు వోడి బియ్యాలు సాయంత్రం భవిష్యవాణి గావు రంగం వాటి కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యుడు ఆవుల రాజిరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ రెడ్డి ఆంజనేయులు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తలారి మల్లేశం వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల సేవాదళ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డితో పాటు మరికొంతమంది గోనె మైసమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాకులు పూలమాల శాలువలతో సన్మానించారు.

ఆలయానికి జెడ్పీటీసీ రూ.50వేల విరాళం

గోనె మైసమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా శివంపేట మండలానికి చెందిన జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా గోనె మైసమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేశారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాలలతో శాలలతో ఘనంగా సత్కరించారు వారం రోజులపాటు నిర్వహిస్తున్న జాతర మహెూత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఆవాంఛనీయల సంఘటనలు జరగకుండా తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి సిఐ శ్రీధర్, వెల్దుర్తి ఎస్సై మధుసూదన్ గౌడ్ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో జాతరోత్సవాలు నిర్వహించారు, భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ



నవతెలంగాణ జగదేవపూర్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం జగదేవపూర్ మండల పరిధిలోని అలి రాజపేట గ్రామంలో ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి గ్రామం మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ తనదైన శైలిలో పోరాటం చేసి రైతుల పక్షాన నిలిచి రైతుల కోసం పోరాడిందని తెలిపారు. శిస్తు కట్టలేని రోజుల్లో రైతుల కోసం పోరాడి రజాకార్ల నుండి రైతులకు విముక్తి కలిగించిన పోరాట యోధురాలు ఐలమ్మని గుర్తు చేశారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహాన్ని రాజధాని నడిఒడ్డున ఆవిష్కరించాలన్నారు. అలాగే విగ్రహాన్ని అందించిన అల్లిరాజపేట ఎంపీటీసీ రమ్య రవికి, మండల రజక సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రజక సంఘం మండల అధ్యక్షులు రాచమల్ల ఎల్లేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా పోరాట యోధురాలు ఐలమ్మకు తగిన గౌరవాన్ని ఇస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐలమ్మ విగ్రహాల ఆవిష్కరణకు వెనుకాడేది లేదని రాష్ట్ర నలుమూల అన్ని గ్రామలకు ఐలమ్మ చేసిన సేవలను గుర్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ఎంపిటిసి రమ్యరవి ఎస్ఐ. కృష్ణమూర్తి జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ కొండపాక మండల రజక సంఘం నాయకుడు దుర్గయ్య ఎస్ఎస్ యుఐ రాష్ట్ర నాయకుడు రాచకొండ ప్రశాంత్ గజ్వేల్ మండల రజక సంఘం నాయకులు మెతుకు నర్సింలు రాంగారి శ్రీధర్ నాగపురి సర్పంచ్ కరుణాకర్ జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు అలిరాజపేట రాచమల్ల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు నాయకులు దాతర్ పల్లి రిమ్మనగూడ మర్యాక్ రజక సంఘం నాయకులు వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత కోసమే కార్డెన్ సర్చ్





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రజల భద్రత కోసమే గ్రామాలలో జిల్లా ఎస్పి ఆదేశాలతో కార్డెన్ సర్చ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ సీఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో ఉదయం కార్డన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని పరిశీలించారు. గ్రామంలో ఎవరైన అనుమానితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సర్చ్‌లో సరైన ధృవ పత్రాలులేని తొమ్మిది ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అలాగే గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దాంతో నిఘా పెరిగి గ్రామంలో ఎలాంటి దొంగతనాలు, అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా అడ్డుకునేందుకు సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని తెలపడంతో వెంటనే గ్రామస్థుల సహకారంతో రూ.70 వేలు వసూలైనాయి, వారం రోజుల్లో సీసీ కెమెరాల ఏర్పాటును చేపట్టాలని సీఐ ఆదేశించారు. కార్డన్ సర్చ్‌లో మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ సురేష్‌కుమార్, మధుసూధన్, రవికాంత్‌లతో పాటు సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి కత్తుల స్వర్ణలత వెంకటేశ్, సర్పంచ్ నాయకుని రేఖా మల్లేష్‌ముదిరాజ్, నాయకులు తాళ్ళ పాండుగౌడ్, సాయికుమార్‌లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకోవాలి

శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా
జాతరకు రూ 50 వేల విరాళం అందజేత



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకోవాలని, ఆలయాలు శాంతికి నిలయాలు అని శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తెలిపారు. ఆదివారం వెల్దుర్తి గ్రామ శివారులోని శ్రీ గోనె మైసమ్మ ఆలయాన్ని ఆయన సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ 50 వేల విరాళం ఉత్సవ కమిటీ సభ్యులకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయడం ఎంతో శుభసూచకమని. ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని రాబోయే కాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగాపండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చెరుకు పాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, పులిహెూర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత సూక్తులు అనుసరణీయం అని,వారు చూపిన మార్గంలో పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడకల్లో పాల్గొన్న అందరికి అమ్మవారు అనుగ్రహం ఉంటుందని వాసవి కన్యకాపరమేశ్వరి మాత అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నందు,పంతులు,శంకర్ పంతులు,కౌన్సిలర్స్, నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,ఆర్యవైశ్య నాయకులు మహిళలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

ఆదివారం నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళిలు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి.. సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలం గాణ రాష్ట్రం అభివృద్ధిలో మరింతగా ముందుకు వెళ్తున్నదని.. దీనికి తెలంగాణ ప్రజల సహకారాలు ఎంతో అవసరం ఉన్నాయని మంత్రి వారితో తెలిపారు. రానున్న కాలమంతా బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. గజ్వేల్ నియోజ కవర్గంలో బీఆర్ఎస్‌ను బలోపేతంతో పాటు అభివృద్ధి మరింత ఎక్కువ జరగాలని సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకపోవాలని కలిసిన నేతలతో మంత్రి చెప్పారు.



భారీ తెరపై ప్రధానమంత్రి100వ మన్ కీ బాత్..

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రధానమంత్రి 100వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని 17వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి రాధా వేణుగోపాల్ ఆధ్వర్యంలో 69, 70 బూత్‌లలో నర్సాపూర్ చౌరస్తాపై భారీ తెరను ఏర్పాటు చేసి వేయి మందితో వీక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు శివకుమార్, సర్పంచ్ భైరి శంకర్, ఉపేందర్, జనార్ధన్, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 3న మంత్రి హరీశ్‌రావు పర్యటన

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్ర మాల ప్రారంభోత్సవానికి ఈనెల 3న ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విచ్చేస్తున్నట్టు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి లు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. నంగునూరులో నిర్మాణం పూర్తైన తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్రారంభిస్తారన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు రోడ్డు డివైడర్ నిర్మాణ పనులు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అస్వస్థతకు గురైన విద్యార్థులకు పరామర్శ

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో చికి త్స పొందుతున్న విద్యార్థులను లంబా డి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపా ధ్యక్షులు సురేష్ నాయక్ ఆదివారం పరామర్శించారు. ఆ విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడు తూ.. కళాశాల సిబ్బ ంది నిర్లక్ష్యం వల్లనే ఈ ఫుడ్ పాయిజన్ అయిందని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి చెప్పి న్నట్టు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ జర్నలిస్టుల ఫెడరేషన్ పిలుపుమేరకు మునిపల్లి మండల జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో మండలంలోని మేళాసంఘం వద్ద చలి వేంద్రాన్ని స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖుతుభోద్దీన్ జర్నలిస్టులు థామస్, రాజు, వార్డు సభ్యులు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బీరప్ప బోనాలు

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని శంశోధిన్‌పూర్ గ్రామంలో బీరప్ప దేవుని బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహి ళలు బోనాలతో గ్రామ పురవీధుల గుం డా డప్పుచప్పుళ్ల మధ్య.. పోతురాజుల నృత్యాలతో, భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాల యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ, నర్సింలు, నాయకులు రాములు, నారాయణ, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌వీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జిగా దేవేందర్



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీఆర్‌వీఎస్) రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జిగా మునిపల్లి మండ లం బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్దాపురం దేవేందర్ నియమి తుల య్యారు. ఈ సందర్భంగా టీఆర్వీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ మున్నా ఆదివారం మల్లేశానికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇస్తున్న సంక్షేమ పథకాలు, జీవోలు, దివ్యాంగుల సమస్యలు ఎప్పటికి అప్పుడు దివ్యాం గులకు తెలియ చేస్తానన్నారు. తనపై నమ్మకంతో సోషల్ మీడియా ఇంచార్జిగా నియమించిన టిఆర్వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మున్నాకు, సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు షైక్ నయీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



సీఈఐఆర్ టెక్నాలజీతో సెల్‌ఫోన్ స్వాధీనం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం చేసుకోవచ్చని హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన పద్మ ఇటీవలే స్కూటీపై వెళ్తుండగా మొబైల్ ఫోన్ ఎక్కడో పడిపోయింది. అయితే సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా ఆ మొబైల్‌ను గుర్తించి పద్మా బంధువులకు అప్పగిం చినట్టు ఎస్సై తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్ సైటులో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేయాలన్నారు. ఫోన్ దొరికిన వ్యక్తి సెల్‌ఫోన్‌లో సిమ్ కార్డు వేసుకో వడంతో ఈ వెబ్సైట్ ద్వారా వివరాలు తెలుస్తాయన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా.. గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకెల్లినా ఈ వెబ్ సైట్ లో వివరాలను నమోదు చేస్తే, కోల్పోయిన సెల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పోర్టల్‌ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెదక్ ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఆదివారం నూతన సచివాలయం ప్రారంభం సంద ర్భంగా హైదరాబాదులో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మెదక్, గజ్వేల్ అభివృద్ధిపై చర్చించుకున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గజ్వేల్ ప్రజలు అదృష్టవంతులని ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని అభివృద్ధి చెందు తుందని ఆమె మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో అన్నారు. గజ్వేల్ అభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధి చెందుత ఎన్నాయని అందులో మెదక్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఆమె పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె చెప్పారు. సీఎం కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గం కూడా మరింత అభివృద్ధి చెందిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు.

బోగస్ కార్డులు ఏరివేసి.. స్థానిక కార్మికులకు పని కల్పించాలి

- బీఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం
- కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పని కల్పించాలి, బోగస్ కార్డులను ఏరివేసి, స్థానికంగా ఉన్న కార్మికులకు పని కల్పించడంలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అని బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. మేడే సందర్భంగా కార్మికులం దరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1996 చట్టంలో ఉన్న అంశాలను అన్నిం టిని రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాలు అమలు చేయాలని, 60 సంవత్సరాల వరకు ఉన్న గుర్తింపు కార్డును కార్మికుడు బతికి ఉన్నంతవరకు తొలగిం చకూడదని, కార్మికుడు మరణించిన తర్వాతనే కార్డును రద్దు చేయాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. కేజీ నుండి పీజీ వరకు భవన నిర్మాణ రంగాల కార్మి కుల పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రం లో భవన నిర్మాణ రంగాల కార్మికుల కొరకు రెండు ఎకరాల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధుల ను మంజూరు చేయాలి. కళ్యాణ లక్ష్మి కింద రూ.1,50,000 అందించాలని, డెలివ రీకి లక్ష రూపాయలు అందించాలని కోరారు. పని స్థలంలో కార్మికుడు మరణిస్తే 10 లక్షల వరకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సాధారణ మరణ ానికి 1,50,000 ఇవ్వాలని, వికలాంగులు అయితే ఐదు లక్షలు ఇస్తూ, 5000 పింఛన్ ఇవ్వాలని డిమా ండ్ చేశారు. కార్మిక ుల అడ్డాల వద్ద ప్రభుత్వం షెడ్లను నిర్మించి, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్మించే ప్రతి భవనం పైన మేస్త్రీ పేరును తప్పనిసరిగా శిలాఫలకంపై రాయించాలి. ప్రభు త్వం హామీ ఇచ్చిన బైకులను వెంటనే ప్రతి కార్మికులకు అందించాలని, డబుల్ బెడ్ రూమ్ లను ఇవ్వాలని కోరారు. కార్మికులు లేకుంటే నిర్మాణరంగం కుంటుపడుతుందని ,కార్మికులే ప్రభుత్వానికి కీలకమని, వారిని గుర్తించి ఆదుకోవాలని కోరారు.

ఛలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-కోహెడ

హైద్రాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మే 7న నిర్వహించనున్న తెలంగాణ భరోసా భహిరంగ సభను విజయవంతం చేయాలంటూ బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్‌బాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి కార్యక్ర మానికి హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరుద ్యోగులు, రైతులు, ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై భరోసా ఇచ్చేందుకు రానున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి దేగల వెంకటేష్, నియోజకవర్గ ఇంచార్జీ ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, జిల్లా కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్, నియో జకవర్గ ఈసీ మెంబర్ చెప్యాల శ్రీనివాస్, మండల ఉపాధ ్యక్షుడు చిట్టెల అశోక్, ప్రధాన కార్యదర్శి వేల్పుల నరేష్‌బాబు, కోంకటి పర్శరాములు, బత్తిని అంజనీకుమార్, పాక శ్రీనివాస్, శనిగరం గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవంపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-తొగుట

దేశంలో అందరికీ సమాన పాలన అందించేందుకు పౌర హక్కుల దినోత్సవం అమలు చేశారని ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరి ంచుకుని మండలంలోని పెద్ద మసాన్‌పల్లిలో సర్పంచ్ మెట్టు మెట్టు వరలక్ష్మి స్వామి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ఉన్న ప్రజలం దరికీ సమానమైన పాలన అందించేందుకు పౌర హక్కులు, విధులు అనే విధానాన్ని అమలు చేయాలన్నారు. గతంలో రాజ్యాన్ని పాలించేందుకు రాజు ఉండేవారని అత ను అమలు చేసిన విధానం ప్రకారం ఆ రాజ్యంలో పాలన కొనసాగేదన్నారు. అన్ని సక్రమంగా కొనసాగేందుకు హక్కుల ప్రకారం నేడు పాలన కొనసాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్ రాజ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

అలిరాజీపేటలో ఐలమ్మ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అలిరాజీపేట గ్రామంలో వీరనారి, సామాజిక తెలంగాణ తల్లి చిట్యాల ఐలమ్మ విగ్రహం ఆవిష్క రణ కార్యక్రమాన్ని రజక సంఘం జగదేవపూర్ మండలా ధ్యక్షులు రాచరమల్ల ఎల్లేష్ రజక అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుక లకు మర్కుక్ రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు రజక అధ్వర్యంలో తరలారు.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహ ానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహకులు ఎలేష్‌కు ముఖ్యఅతిథిగా వచ్చిన ఐలమ్మ మనువడు చిట్యాల రామచంద్రం రజక చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ రజక సంఘం సభ్యులు కర్ణాకర్, బాబు, కొండల్, ఆశోక్, వంశీ, గణేష్ తదితరులున్నారు.

ట్యాక్సీ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట ట్యాక్సీ డ్రైవర్ సొసైటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం సిద్దిపేటలో జరిగింది. అధ్యక్షులుగా అబ్బు రమేష్, ఉపాధ్యక్షులుగా భైరి నరేష్, కోశాధికారిగా మల్లారం శ్రీనివాస్, కార్యదర్శిగా గడిల రవి, సహాయ కార్యదర్శిగా బీరకాయల యాదగిరి ప్రమాణ స్వీకారం చేశారు. భవిష్యత్తులో సిద్దిపేట ట్యాక్సీ మోటార్ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రమాణ స్వీకార అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

పాలమాకులలో ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో భాగంగా ఆదివారం గ్రామ పోచమ్మ తల్లులకు బోనాలు సమర్పిం చా రు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్డీ బాలరాజు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ ఫెడ రేషన్ వైస్ చైర్మన్ సోమిరెడ్డి, సోసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 1,2,3,4, ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి, బ్యాంకింగ్, తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా ఐదు నెలలపాటు ఫౌండేషన్ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా ఎస్సి అభివృద్ధి శాఖ అధికారి కవిత, టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఎస్సీ ,ఎస్టీ,బిసి, మైనారిటీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 14 వరకు వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మే 21న ఉద యం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహిస్తారన్నారు. ఈ పరీక్ష లో 55 మార్కులు జనరల్ స్టడీస్, 45 మార్కులు అర్థమేటిక్, రిసోనింగ్, ఇంగ్లీష్ ప్రశ్నలుంటాయని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్ష లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడిన 100 మంది అభ్యర్థులకు జూన్ 1 నుంచి నుంచి అక్టోబర్ 31 వరకు ఐదు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో వివిధ సబ్జెక్ట్ లలో నిష్ణాతులైన అధ్యాపకులచే ఉచిత బోధన, ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పిస్తారన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు దర ఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు వెబ్సైట్ www.tsstudycircle.co.in చూడాలని తెలిపారు. వివరాలకు ఫోన్ నంబర్ 9182220112, 9553167760 లో సంప్రదించాలన్నారు.

సాహితీ చైతన్య దీప్తి శ్రీశ్రీ




నవతెలంగాణ-సిద్దిపేట

తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి, కవిత్వం ద్వారా సమాజంలో చైతన్యం తెచ్చిన మహాకవి శ్రీశ్రీ అని సిద్దిపేట కవులు అన్నారు. శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆదివారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి, వారు మాట్లాడుతూ శ్రీశ్రీ రచనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. శ్రీశ్రీ రచించిన ప్రభవ, మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి వంటి రచనలతో తెలుగు సాహిత్యంలో ఎంతగానో కీర్తి పొందిన కవిగా శ్రీశ్రీ గుర్తింపు పొందాడని అన్నారు. సినిమా పాటలు సైతం రాసి మెప్పించిన శ్రీశ్రీ సాహిత్య కృషి మరువలేనిదన్నారు. కవితకు కాదేది అనర్హం అంటూ ప్రకృతిలోని ప్రతి వస్తువును కవిత్వం ద్వారా కదిలి ంచిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. కార్యక్రమంలో కవులు ఉండ్రాళ్ళ రాజేశం, పిన్నింటి మహేంద్రారెడ్డి, బస్వ రాజ్ కుమార్, శ్రీచరణ్ సాయిదాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రామిక ఐక్యతే అభివృద్ధికి సంఘటిత శక్తి

- ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం



నవతెలంగాణ-సిద్దిపేట

మేడేను పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేటలో ఆదివారం 'మేడే' చిత్రాన్ని ప్రముఖ అంతర్జాతీయ చిత్రకా రులు రుస్తుం ఆవిష్కరించారు. కార్మికుల ఆరోగ్యం, శ్రమశక్తి ముందడుగు వేయాలని, శ్రమకు తగిన ప్రతిఫలం అందా లని, ఎక్కడ శ్రామిక శక్తి వర్ధిల్లుతుందో అక్కడ దేశాభ్యు న్నతి మూడుపువ్వులు ఆరుకాయ లుగా వృద్ధి చెందుతుందన్నారు. అందరికి మేడే శు భాకాంక్షలు తెలుపుతూ, పారిశ్రా మికవేత్తలు శ్రామికుల కష్టానికి ప్రతిఫలం సక్రమంగా అందించిన నాడు సంతోషంగా మేడే ఆశయం నెరవేరి నట్టుగా శ్రామికులు భావిసా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, గ్రెట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనా రుస్తుం,మహ్మద్ సాధిక్, ఎండి రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని సరస్వతి విద్యా మందిర్ ఆధ్వర్యంలో ఆది వారం గజ్వేల్ మెడికల్ అసోసియేషన్ బృందం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతు.. శ్రీ సరస్వతి విద్యా మందిర్ వారు ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్య మీద శ్రద్ధ వహించాలని సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు వేస్తుందన్నారు. అంద రికి ఆమోద యోగ్యమైన పరిపాలన కొనసాగిస్తున్నారని.. మేము సైతం సమాజ సేవలో ముందు వరుసలో ఉంటా మని గజ్వేల్ మెడికల్ అసోసియేషన్ బృందం ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. సరస్వతి విద్యా మందిర్ వేదిక కావడం బాగుందని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ . రహీం, ఉప్పల మెట్టయ్య, డాక్టర్ రాళ్ల బండి పద్మ జ్యోతి, పెంటా చారి, నరేష్ బాబు, మీల శ్రీధర్, సాయినాథ్ రెడ్డి, రమేష్, సంజయ్, శాంతం, డాక్టర్లు, అలాగే దేశబోయిన నర్సింలు, సందీప్, వంగ మోహన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా సామ్రాట్ ప్రకాష్ మాదిగ



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా ప్రకాష్ మాదిగ ఏకగ్రీవ ంగా ఎన్నికైనట్టు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలయిన ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా అంకితభావంతో శ్రమిస్తానని, విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలో మమేకం చేస్తూ జాతి లక్ష్యసాధనకు, సమాజ అభ్యున్నతికి, మహా జన రాజ్యనిర్మాణానికి బాధ్యతాయు తంగా పనిచేసానన్నారు. మెదక్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మల్లిగారి యాదగిరి, మాదిగ ,సిద్దిపేట జిల్లా ఇంఛార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ , సిద్దిపేట కో ఇంఛార్జి మైస రాములు మాదిగ, జిల్లా ఇంఛార్జి బాకీ ప్రభాకర్ మాదిగ, ఇంఛార్జి మూద్రతి కృష్ణ మాదిగ, పెద్యల సమ్మయ్య, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మృతురాలి కుటుంబానికి వంశీధర్‌రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన ఎనగ ందుల సుమలత ఇటీవల మృతి చెందింది. కాగా ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గవ్వ వంశీధర్‌రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె పిల్లల పై చదువులకు తప్పక సహకారం అందిస్తామన్నారు. ఆయన వెంట సంప త్, నరేందర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ





నవతెలంగాణ-తొగుట

మండల కేంద్రానికి చెందిన ఆశర్ల గౌరయ్య, బెదురు నర్సింలు ఇటీవలే మృతి చెందారు. కాగా ఇరువురి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కుడు నవీన్ ఆదివారం పరామర్శించారు. అనంతరం ఇరు కుటుం బాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం ఇరు కుటుంబాలకు బియ్యాన్ని అందజేశామన్నారు. మండలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల కష్టల్లో పాలుపంచుకుంటున్నా మృదు స్వభావి.. పేద ప్రజల శ్రేయస్సుకు తోడ్పడే నేత శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సిద్ధి శ్రీనకర్ రెడ్డి, నాయకులు ముక్కెర కనకయ్య, రాజనర్సు, విష్ణు, బర్ల నరేష్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.